తెలంగాణ పేపర్

తెలుగు దినపత్రిక

హైదరాబాద్ సంపుటి: 13 సంచిక : 280 | సంపాదకులు : నస్రీన్ ఖాన్ | బుధవారం, సెప్టెంబర్ 02, 2026 | పేజీలు : 8 వెల : రూ. 2/-

గణేష్ ఉత్సవాలపై మంత్రి పొన్నం సమీక్షా సమావేశం

హైదరాబాద్: గణేష్ ఉత్సవాలపై మంత్రి పొన్నం ప్రభాకర్ మంగళవారం సమీక్ష నిర్వహించారు.జ ఈ నమావేశంలో ప్రభుత్వ నలహాదారు వి. హనుమంతరావు, ఎమ్మెల్యేలు దానం నాగేందర్, నవీన్ యాదవ్, డీజీపీ సీవీ ఆనంద్, పోలీస్ కమిషనర్లు, ఆర్టీసీ ఎండీ నాగిరెడ్డి, కలెక్టర్లు, జీహెచ్ఎంసీ మున్సిపల్ కమిషనర్లు, వివిధ శాఖల అధికారులు, భాగ్యనగర్ గణేశ్ ఉత్సవ సమితి సభ్యులు పాల్గొన్నారు.

హైదరాబాద్లో గణేష్ ఉత్సవాలను ప్రశాంతంగా, విజయవంతంగా నిర్వహించేందుకు భద్రత, ట్రాఫిక్, శానిటేషన్, నిమజ్జన ఏర్పాట్లు,భక్తులకు ఇబ్బందులు కలగకుండా తీసుకోవాల్సిన చర్యలు ,మండపాల నిర్వహణ తదితర అంశాలపై సమావేశంలో చర్చ జరిగింది.

దేశ ప్రజలారా.. ఈ మూడు అంశాలు గుర్తుంచుకోండి: ప్రధాని మోదీ



ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికం (ఏప్రిల్– జూన్)లో భారత ఆర్థిక వ్యవస్థ వృద్ధి రేటు 7.8 శాతంగా నమోదు కావడంపై ప్రధాని మోదీ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా దేశ ప్రజలకు అభినందనలు తెలిపిన ఆయన.. గతంలో చేసిన విజ్ఞప్తినే మరోసారి గుర్తుచేశారు. స్వదేశీ వస్తువులనే కొనుగోలు చేయాలని, విదేశీ ప్రయాణాలు వద్దని, అవసరం లేకుండా బంగారం కొనొద్దని మరోసారి కోరారు. ప్రస్తుతం కిర్గిస్థాన్ పర్యటనలో ఉన్న ఆయన ఈ మేరకు ఇన్స్టా వీడియో విడుదల చేశారు.

"దేశ ప్రజలకు అభినందనలు. 7.8% వృద్ధి గొప్ప విషయం. ప్రజల సంకల్ప బలం, కృషికి ఇది నిదర్శనం. ప్రపంచం క్లిష్ట పరిస్థితులను ఎదుర్కొంటున్న సమయంలో భారత్ ఈ అసాధారణ ఘనతను దక్కించుకుంది. ప్రపంచం యుద్ధంలో మునిగిపోయింది. ఎటుచూసినా యుద్ధ వార్తలే.. సంక్షోభాలే. సరఫరా గొలుసు పూర్తిగా దెబ్బతింది. 2020లో కొవిడ్ తర్వాత నుంచి నేటి వరకు ఎక్కడా స్థిరత్వం కనిపించడం లేదు. అయినా భారత్ పురోగమిస్తోంది" అని మోదీ తన వీడియోలో పేర్కొన్నారు.

"పర్యటనల కోసం విదేశాలకు వెళ్లొద్దు. విదేశాల్లో డెస్టినేషన్ వెడ్డింగ్లకు దూరంగా ఉండండి. 'భారత్లోనే వివాహం చేసుకోండి' అనే మంత్రాన్నే మనం పాటిద్దాం. అవసరం లేకపోతే బంగారాన్ని కొనడం మానుకోండి. స్థానికంగా తయారైన వస్తువులు, సేవలు ఎంత ఎక్కువగా ఎంచుకుంటే.. దేశం అంత ఎక్కువగా అభివృద్ధి చెందుతుంది. మనం స్వావలంబనకు అధిక ప్రాధాన్యత ఇస్తూ ఉంటే.. స్వాతంత్ర్యం వచ్చి 100 ఏళ్లు పూర్తయ్యేనాటికి అభివృద్ధి చెందిన దేశంగా ఎదుగుతామనే విశ్వాసం నాకు ఉంది" అని మోదీ పేర్కొన్నారు.

రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అంచనా వేసిన 7 శాతం కంటే ప్రస్తుత వృద్ధి రేటు ఎక్కువ. అమెరికా– ఇరాన్ ఉద్రిక్తతల నేపథ్యంలో అంతర్జాతీయంగా అనిశ్చితులు, ఇంధన సరఫరాకు అవరోధాలు వంటి పరిస్థితులను తట్టుకొని భారత ఆర్థిక వ్యవస్థ రాణించడం విశేషం. "ఈ వృద్ధిని దేశ ప్రజలు వేడుకలా నిర్వహించుకోవాలి. అదే సమయంలో వికసిత్ భారత్ దిశగా కృషి చేయాలి. 140 కోట్ల మంది ప్రజల ఐక్యత.. దేశాన్ని కొత్త శిఖరాలకు తీసుకెళ్తుంది" అని ప్రధాని అన్నారు.

హైదరాబాద్‌ను గ్లోబల్ నాలెడ్జ్ హబ్‌గా తీర్చిదిద్దడమే లక్ష్యం: సీఎం రేవంత్‌రెడ్డి



హైదరాబాద్, సెప్టెంబర్ 1 : హైదరాబాద్‌ను గ్లోబల్ నాలెడ్జ్ హబ్‌గా తీర్చిదిద్దడమే తమ ప్రభుత్వం లక్ష్యమని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. రాష్ట్ర యువతకు ప్రపంచస్థాయి విద్య అందుబాటులోకి రానుందని పేర్కొన్నారు. ఈ మేరకు ఎక్స్(ట్వీ) వేదికగా సీఎం రేవంత్‌రెడ్డి పోస్టు పెట్టారు. హార్వర్డ్ యూనివర్సిటీ కూడా తెలంగాణలో కోర్సులు, ప్రోగ్రామ్‌లకు ఆసక్తి చూపిస్తోందని తెలిపారు.హైదరాబాద్‌లో ఆఫ్‌షోర్ క్యాంపస్‌లను యూనివర్సిటీ ఆఫ్ లండన్, నార్త్‌ఈస్టర్న్ యూనివర్సిటీ ఏర్పాటు చేయనుందని సీఎం రేవంత్‌రెడ్డి వెల్లడించారు. హార్వర్డ్ యూనివర్సిటీ కూడా తెలంగాణలో కోర్సులు, ప్రోగ్రామ్‌లను ఏర్పాటు చేయడానికి ఆసక్తి చూపిస్తోందని చెప్పుకొచ్చారు. ఆక్స్‌ఫర్డ్, కేంబ్రిడ్జ్, ఇంపీరియల్ కాలేజ్‌తో చర్చలు సానుకూలంగా జరిగాయని వివరించారు. ఓహా, లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్‌తోనూ సానుకూల ఫలితాలు వచ్చాయని తెలిపారు.ఓఎమ, అమెరికాలోని ఇతర ప్రముఖ విశ్వవిద్యాలయాలతోనూ చర్చలు ఫలప్రదమయ్యాయని ముఖ్యమంత్రి వెల్లడించారు. సంయుక్త పరిశోధనలు, సెంటర్స్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటుకు ఓ ప్రణాళిక రచిస్తున్నామని అన్నారు. ప్రొఫెషనల్స్ కోసం ప్రత్యేక కోర్సులు, సర్టిఫికేషన్ ప్రోగ్రామ్‌లు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ప్రపంచ విద్యా శక్తికేంద్రంగా హైదరాబాద్‌ను తీర్చిదిద్దుతామని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

ఇన్వెస్ట్ తెలంగాణ ఏర్పాట్లకు వార్‌రూమ్

డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆదేశాలు



హైదరాబాద్: 'ఇన్వెస్ట్ తెలంగాణ' పేరుతో వచ్చే డిసెంబరు 7, 8, 9 తేదీల్లో నిర్వహించే గ్లోబల్ సమిట్‌కు సంబంధించిన ప్రతి అంశాన్నీ ఎప్పటికప్పుడు సమీక్షించి, అవసరమైన నిర్ణయాలు వేగంగా తీసుకునేలా ప్రజాభవన్‌లో వార్‌రూమ్‌ను ఏర్పాటు చేయాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆదేశించారు. ఈ వార్‌రూమ్ ద్వారా రోజువారీగా ఏర్పాట్ల పురోగతిని పర్యవేక్షిస్తూ, వివిధ శాఖలను సమన్వయపరచాలన్నారు. సమిట్ నిర్వహణ కోసం కమిటీలను ఏర్పాటు చేసి సీనియర్ అధికారులను బాధ్యులుగా నియమించాలని ఆదేశించారు. సమిట్ ఏర్పాట్లపై సోమవారం ప్రజాభవన్‌లో ఉన్నతాధికారులతో డిప్యూటీ సీఎం సమీక్ష సమావేశం నిర్వహించారు. మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, సీఎస్ సంజయ్ జాజు హాజరయ్యారు. సమిట్–2026కు లోగోను రూపొందించాలని, అడ్వైజరీ, ఎగ్జిక్యూటివ్ కమిటీలను త్వరితగతిన ఏర్పాటు చేసి కార్యాచరణపై చర్చించాలని సూచించారు. తెలంగాణలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలను పారిశ్రామికవేత్తలకు వివరించేలా కార్యక్రమాలను రూపొందించాలన్నారు. సమిట్‌కు అంతర్జాతీయ, జాతీయ ప్రచారం కల్పించడంలో భాగంగా అక్టోబరు మొదటి లేదా రెండో వారంలో దిల్లీలో ఓ కార్యక్రమం నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలని సూచించారు. విదేశీ దౌత్యవేత్తలు, కేంద్ర మంత్రులు, ఇతర ప్రముఖులను ఆహ్వానించాలన్నారు. హైదరాబాద్‌లోని ప్రధాన కూడళ్లలో హోర్డింగులు ఏర్పాటు చేసి అవగాహన కల్పించాలని సూచించారు.

గ్లోబల్ గ్రీన్ హబ్‌గా తెలంగాణ -భట్టి

హైదరాబాద్: హరిత ఇంధన ఉత్పత్తి పెంపులో తెలంగాణను గ్లోబల్ గ్రీన్ హబ్‌గా తీర్చిదిద్దడమే తమ ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క స్పష్టంచేశారు. ఇండియన్ గ్రీన్ బిల్డింగ్ కౌన్సిల్(ఐజీబీసీ) 25వ వార్షికోత్సవం సోమవారం హైదరాబాద్‌లో జరిగింది. ఈ కార్యక్రమంలో భట్టితోపాటు మంత్రి శ్రీధర్‌బాబు, భారత్ బయోటెక్ జేఎండీ సుచిత్రా ఎల్ల తదితరులు పాల్గొన్నారు. డిప్యూటీ సీఎం మాట్లాడుతూ... "రాష్ట్రాన్ని దక్షిణ కొరియా, జపాన్ వంటి అత్యంత అభివృద్ధి చెందిన ప్రపంచ దేశాలతో పోటీపడేలా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యం. ఆర్థికంగా, పారిశ్రామికంగా, సుస్థిర గ్రీన్ టెక్నాలజీలో ప్రపంచపటంలో అగ్రస్థానంలో రాష్ట్రాన్ని నిలబెట్టేందుకు చేపడుతున్న ఈ ప్రయాణంలో పారిశ్రామికవేత్తలు, నిపుణులు, ప్రజలందరూ భాగస్వాములు కావాలి. పారిశ్రామిక, గ్రీన్ విధానాలకు దిశానిర్దేశం చేసేందుకు ఏర్పాటు చేస్తున్న 'రాష్ట్ర సలహా మండలి'లో చేరి మార్గదర్శకత్వాన్ని అందించాలి. 'గ్రీన్' అంటే ఖరీదైనదనే అపోహ మారాలి. తక్కువ శీతలీకరణ అవసరమయ్యేలా భవనాలను సూర్యరశ్మిని, నీటిని, విద్యుత్‌ను సమర్థంగా వినియోగించుకునేలా నిర్మించడం ద్వారా పర్యావరణంపై, ప్రభుత్వ ఆర్థిక వ్యవస్థపై భారాన్ని తగ్గించవచ్చు. ప్రభుత్వ పాఠశాలలు, ఆసుపత్రులు, సామూహిక గృహ నిర్మాణాల్లోనూ గ్రీన్ విధానాన్ని అమలు చేయడానికి ఐజీబీసీతో కలిసి పనిచేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది" అని చెప్పారు. శ్రీధర్‌బాబు మాట్లాడుతూ హరిత ఇంధన భవనాల నిర్మాణంతో అనేక ప్రయోజనాలున్నాయన్నారు.

హైడ్రా కమిషనర్ రంగనాథ్‌కు హైకోర్టులో ఊరట

సింగిల్ బెంచ్ ఆదేశాలపై డివిజన్ బెంచ్ స్టే.. నవంబర్ 3కు తదుపరి విచారణ



హైదరాబాద్: హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్‌కు తెలంగాణ హైకోర్టులో ఊరట లభించింది. రంగనాథ్‌ను హైడ్రా కమిషనర్ పదవి నుంచి మార్చాలని సింగిల్ బెంచ్ ఇచ్చిన ఆదేశాలను డివిజన్ బెంచ్ తాత్కాలికంగా సస్పెండ్ చేసింది. ఈ మేరకు మంగళవారం విచారణ చేపట్టిన డివిజన్ బెంచ్.. తదుపరి విచారణను నవంబర్ 3వ తేదీకి వాయిదా వేసింది.సింగిల్ బెంచ్ ఇచ్చిన ఆదేశాలపై దాఖలైన అప్పీల్‌ను పరిశీలించిన డివిజన్ బెంచ్.. ఆ ఆదేశాల అమలును తదుపరి విచారణ వరకు నిలిపివేసింది. దీంతో అప్పటి వరకు హైడ్రా కమిషనర్‌గా రంగనాథ్ కొనసాగేందుకు మార్గం సుగమమైంది.ఇదిలా ఉండగా, లోత్కుంట భూములకు సంబంధించిన వ్యవహారంలోనూ హైకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. తదుపరి ఆదేశాలు వెలువడే వరకు లోత్కుంట భూముల విషయంలో ఎలాంటి చర్యలు చేపట్టవద్దని హైడ్రాను ఆదేశించింది.నవంబర్ 3న ఈ వ్యవహారంపై తదుపరి విచారణ జరగనుంది. అప్పటి వరకు రంగనాథ్‌ను కమిషనర్ పదవి నుంచి మార్చాలన్న సింగిల్ బెంచ్ ఆదేశాలకు తాత్కాలికంగా బ్రేక్ పడినట్లైంది.

తార్నాకలో ఉద్రిక్తత..

బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు అరెస్ట్




బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావును పోలీసులు మంగళవారం తార్నాకలోని ఆయన నివాసం వద్ద అరెస్టు చేశారు. సోమవారం నల్గొండలోని బీజేపీ కార్యాలయం వద్ద జరిగిన అల్లర్ల నేపథ్యంలో ఆయన నల్గొండకు బయలుదేరేందుకు సిద్ధమవగా పోలీసులు అడ్డుకున్నారు.ఈ క్రమంలో రామచంద్రరావును అరెస్టు చేసేందుకు పోలీసులు ప్రయత్నించడంతో అక్కడ కొంతసేపు ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. ఆయన అరెస్టును అడ్డుకునేందుకు బీజేపీ నాయకులు, కార్యకర్తలు ప్రయత్నించారు. దీంతో పోలీసులు, బీజేపీ నాయకుల మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. అనంతరం పోలీసులు రామచంద్రరావును అదుపులోకి తీసుకుని అక్కడి నుంచి తరలించారు.

పోలైన ఓట్ల కంటే అనర్హులే ఎక్కువ

మలక్‌పేట, యాకుత్‌పురాలో సర్ ముసాయిదాలో గుర్తింపు

నగరంలోని 15 నియోజకవర్గాల్లో పోలైనవి 21,72,111 - తొలగింపు జాబితాలో చేరినవి 19,41,444



హైదరాబాద్: ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) తొలగింపు జాబితాలో చేర్చిన వారి సంఖ్యను నియోజక వర్గాలవారీగా పరిశీలిస్తే ఆసక్తికరమైన అంశాలు బయటపడుతున్నాయి. మలక్‌పేట, యాకుత్‌పురా నియోజకవర్గాల్లో 2023 అసెంబ్లీ ఎన్నికల్లో పోలైన ఓట్ల సంఖ్య కన్నా అనర్హులైన వారే ఎక్కువగా ఉన్నారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని 15 నియోజకవర్గాల్లో 2023 అసెంబ్లీ ఎన్నికల్లో 21,72,111 ఓట్లు పోలవగా, తొలగింపు ముసాయిదాలో 19,41,444 మందిని చేర్చారు.

మలక్‌పేటలో 2026 జూన్‌లో మొత్తం 3,30,191 మంది ఓటర్లున్నారు. ఇక్కడ 2023 అసెంబ్లీ ఎన్నికల్లో 1,31,354, 2024 లోక్‌సభ ఎన్నికల్లో 1,35,807 ఓట్లు పోలవగా ఇప్పుడు అక్కడ ఏకంగా 1,47,799 ఓట్లను ఈసీ తొలగింపు జాబితాలో చేర్చింది. దాదాపు 44.76% మంది పేర్లు ఈ కేటగిరీలోకి వచ్చాయి.

యాకుత్‌పురాలో 3,74,948 మంది ఓటర్లకు 2023లో అసెంబ్లీకి 1,39,990, లోక్‌సభ పోలింగ్‌లో 1,56,341 ఓట్లు పోలైతే 1,54,982 ఓటర్లను ఇప్పుడు తొలగింపు జాబితాలో చేర్చడం గమనార్హం. ఈ రెండు నియోజకవర్గాల్లోనూ ప్రతి పది మంది ఓటర్లలో నలుగురికి పైగా పేర్లు తొలగింపు జాబితాలో ఉన్నాయి.

ఒక నియోజకవర్గంలో గత ఎన్నికల్లో పోలైన ఓట్ల కంటే పెద్ద సంఖ్యలో గైర్హాజరు, వేరే ప్రాంతాలకు తరలిపోయిన, మరణించిన లేదా ఇతర కారణాలతో గుర్తించలేని ఓటర్లు ఉంటే..గతంలో నమోదైన ఓటర్ల సంఖ్యతో పోలింగ్ శాతం లెక్కించడంపై ప్రభావం పడే అవకాశం ఉంది. హైదరాబాద్‌లో తక్కువ పోలింగ్ నమోదవుతున్న నియోజకవర్గాల్లో సర్‌లో ఎక్కువ తొలగింపులు కనిపిస్తున్నాయి. మలక్‌పేట, యాకుత్‌పురాలు 2023లో తక్కువ పోలింగ్ నమోదైన నియోజకవర్గాల జాబితాలో ఉన్నాయి.

తొలగింపు ముసాయిదా జాబితాతో ఓటర్ల పరిశీలనకు పోలింగ్ బూత్ అధికారులు(బీఎల్ఓ) ఇంటింటికి వెళ్లి గైర్హాజరు, నివాసం మారిన, మరణించిన వారి పేర్లపై అభ్యంతరాలు, క్లెయిమ్‌లను తీసుకుంటున్నారు. నోటీసులు కూడా ఇస్తున్నారు. ఈ నేపథ్యంలో ముసాయిదా జాబితాలో ఉన్నవారి ఓట్లన్నీ తుది జాబితా నుంచి శాశ్వతంగా తొలగిపోయాయని ఇప్పుడే తేల్చడం సరికాదని నేతలు చెబుతున్నారు.

తెలంగాణ పవర్

సంపాదకీయం

బుధవారం, సెప్టెంబర్ 02, 2026

సోనియా బుక్ వివాదం..

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు.. ఒకప్పటి యూపీఏ చైర్ పర్సన్ సోనియా గాంధీ తన ఆత్మకథను బిలాంగింగ్ ఏ జర్నీ ఆఫ్ లవ్ పేరుతో రచించిన విషయం తెలిసిందే. ఈ పుస్తకంలో తన జీవితం.. రాహుల్ గాంధీని వివాహం చేసుకోవడం.. ఇండియాకు రావడం.. కాంగ్రెస్ పార్టీలో తనకు ఎదురైన పరిణామాలు.. ఇతర అనుభవాలను సోనియాగాంధీ పుస్తకం రూపంలో తీసుకొచ్చారు.ఈ పుస్తకానికి సంబంధించి ఇప్పుడు వివాదం నెలకొంది. సోనియాగాంధీ రాసిన బిలాంగింగ్ జర్నీ ఆఫ్ లవ్ లో వివాహస్పదమైన అంశాలు ఉన్నాయని.. బిజెపి నేతలు ప్రశ్నలు లేవనెత్తుతున్నారు. కాంగ్రెస్ పార్టీ అగ్రనేత సోనియా గాంధీ ఆత్మకథ బిలాంగింగ్ ఎ జర్నీ ఆఫ్ లవ్ పుస్తకం ఇప్పుడు కాంగ్రెస్, బిజెపీ మధ్య మాటల యుద్ధానికి కారణమైంది. ఈ పుస్తకానికి భారత్‌లో తాము ప్రచురణకర్తలం కాదని ప్రముఖ పబ్లిషింగ్ హౌస్ పెంగ్విన్ రాండమ్ ఆఫ్ హౌస్ ఇండియా క్లారిటీ ఇచ్చేసింది. ఈ పుస్తకాన్ని నవంబర్ 10న విడుదల చేస్తున్నట్లు అమెరికాకు చెందిన పెంగ్విన్ రాండమ్ హౌస్ అనుబంధ విభాగంల్ట్రెడ్ ఏ నాఫ్ ప్రకటించింది. ఇలా ప్రకటించిన కొద్దిరోజుల తర్వాత దీనికి రాజకీయ ప్రాధాన్యత సంతరించుకుంది.సోనియా ఆత్మకథ ప్రచరణ విషయంలో పిఆర్‌హెచ్ఐ వెనక్కి తగ్గిందన్న ఊహాగానాలు బయల్దేరాయి. అయితే, పుస్తకంలో ఎడిటోరియల్ మార్పులకు రచయిత్రి ఒప్పుకోకపోవటం వల్లే సోనియా ఆత్మకథను ప్రచురించకూడదని తాము నిర్ణయించుకున్నట్లు వచ్చిన వార్తలు ఏమాత్రం నిజం కాదని ఆ సంస్థ తెలిపింది. పుస్తక ప్రచురణకు తాము ఆసక్తిగానే ఉన్నామంటూనే రచయితలు ఇచ్చే సమాచార వాస్తవ నిర్ధారణ, పుస్తకానికి ఉపయోగపడే సిఫారసులు చేయడం అన్నది ప్రచురణకర్తగా తమ బాధ్యత విధి అని తెలుపుకొచ్చింది.ఈ నేపథ్యంలోనే బిలాంగింగ్ జర్నీ ఆఫ్ లవ్ పుస్తకాన్ని ఇండియాలో ప్రచురిస్తున్న పెంగ్విన్ రాండమ్ హౌస్ ఆఫ్ ఇండియా.. ఆ ప్రక్రియను నిలిపివేసినట్టు తెలుస్తోంది. దీనిపై కాంగ్రెస్ నేతలు తీవ్రస్థాయిలో మండిపడుతున్నారు. బిజెపి నేతల ఒత్తిడి వల్లే పెంగ్విన్ కంపెనీ ఈ నిర్ణయం తీసుకొని ఉంటుందని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సోనియాగాంధీ ఆత్మకథ అంటే బిజెపి నేతలు ఎందుకు బయపడుతున్నారని.. సోనియా గాంధీ తన జీవితంలో జరిగిన సంఘటనలను దేశ ప్రజల ముందు ఉంచడానికి ఒక పుస్తకం రూపంలో తీసుకొని వస్తుంటే.. బిజెపి నేతలు తట్టుకోలేకపోతున్నారని కాంగ్రెస్ నాయకులు అంటున్నారు.ఈ వివాదం కొద్దిరోజులుగా దేశ రాజకీయాలలో కలకలం సృష్టిస్తోంది. ఈ పుస్తకంలో సోనియాగాంధీ తన జీవితానికి సంబంధించిన అనేక విషయాలను ప్రస్తావించినట్టు తెలుస్తోంది. ఇటలీలో ఆమె జననం.. ఆ తర్వాత రాహుల్ గాంధీతో ఏర్పడిన పరిచయం.. అది ప్రేమగా మారడం.. ఆయనను వివాహం చేసుకోవడం.. ఇండియాకు రావడం.. రాహుల్ గాంధీ మరణం తర్వాత ఆమె జీవితంలో చోటుచేసుకున్న మార్పులు.. రాజకీయ ప్రయాణం.. ప్రధానమంత్రి పదవి దక్కకుండా పోవడం.. నాడు సుష్మా స్వరాజ్ చేపట్టిన ఆందోళనలు.. సోనియాగాంధీ ప్రధానమంత్రి పదవిని వదులుకున్న తీరు.. కేవలం యూపీఏ చైర్ పర్సన్ గా మాత్రమే మిగిలిన తీరు.. బిజెపి ప్రభుత్వం పెడుతున్న ఇబ్బందులు.. కేంద్ర దర్యాప్తు సంస్థలు నమోదు చేసిన కేసులు.. వీటన్నింటిని సోనియాగాంధీ తన ఆత్మ కథ లో ప్రస్తావించినట్టు తెలుస్తోంది. ప్రధానంగా సోనియాగాంధీకి ప్రధానమంత్రి పదవి దూరంగా వెనక బిజెపి కుట్ర ఉందని ఆ పుస్తకంలో రానినట్టు విశ్లేషకులు అంటున్నారు.ఈ అంశాలు తమకు వ్యతిరేకంగా ఉంటాయని బిజెపి నేతలు భావిస్తున్నట్టు నేషనల్ మీడియాలో వార్తలు ప్రసారం అవుతున్నాయి. అందుపల్లే బీజేపీ నేతలు పెంగ్విన్ కంపెనీ మీద ఒత్తిడి తీసుకురావడంతో మనదేశంలో ప్రచురణ నిలిపివేసినట్లు తెలుస్తోంది. ఇదే విషయమై రాజస్థాన్ మాజీ ముఖ్యమంత్రి అశోక గహ్లోట్ తీవ్రస్థాయిలో వ్యాఖ్యలు చేశారు..''సోనియాగాంధీ రానిన ఆత్మకథలు మార్పులు కావాలని పెంగ్విన్ కంపెనీ కోరడమేంటి.. అందువల్లే ప్రచురణ నిలిపివేసిందా.. దీని వెనక బిజెపి నాయకులకు ఉన్నారు. వారు రాజకీయంగా ఒత్తిడి తీసుకొస్తున్నారు.. ఆత్మకథని కూడా తట్టుకోలేని స్థితిలో బిజెపి నాయకులు ఉన్నారని'' అశోక్ వ్యాక్యానించారు. మరోవైపు సోనియాగాంధీ ఆత్మ కథను నిలిపివేయడం బిజెపి చవకబారు రాజకీయాలకు అదృష్టమని ఆరోపించారు. మరోవైపు ఈ వివాదంపై పెంగ్విన్ కంపెనీ స్పందించింది. ఒక పుస్తకాన్ని ప్రచురించే క్రమంలో అన్ని అంశాలను పరిశీలిస్తామని.. ఇందులో వివాదాలకు ఆస్కారం లేదని క్లారిటీ ఇచ్చింది.సోనియా ఆత్మకథ పుస్తకం ప్రచరణ విషయంలో మోడీ ప్రభుత్వం ఒత్తిడికి పెంగ్విన్ రాండమ్ హౌస్ ఆఫ్ ఇండియా లొంగిపోయిందని కాంగ్రెస్ పార్టీ నేతలు ఆరోపిస్తున్నారు. ఇది భావవ్యక్తీకరణ స్వేచ్ఛను హత్య చేయడమే అంటూ ఎన్డీఏ పై విమర్శలతో మండిపడ్డారు. మోడీ ప్రభుత్వ హయాంలో భారత భూభాగాలను చైనా ఆక్రమించడం, ఆర్ఎస్ఎస్ సహా పలు అంశాలపై మార్పులు చేయడానికి సోనియా గాంధీ అంగీకరించకపోవడంతోనే పుస్తక ప్రచురనకు పిఆర్‌హెచ్ఐ వెనుకడుగు వేసిందనేది కాంగ్రెస్ ఆరోపణ.అటు పుస్తకంలోని కంటెంట్ పై బీజేపీ పలు ప్రశ్నలు, అనుమానాలు లేవనెత్తింది. సోనియా గాంధీ రాసిన పుస్తకం ఆత్మకథనా లేక కల్పిత గాధనా అనేది తేలాలని అంటుంది. ఇది రచయిత్రి, ప్రచురణకర్త తేల్చుకోవాల్సిన విషయంగా కమలనాథులు చెబుతున్నారు. ఆత్మకథగా పేర్కొన్న పుస్తకం కల్పిత కథ అయితే, ప్రచురించడానికి ముందు పబ్లిషర్ దానిని తప్పక పరిశీలిస్తారనేది బిజెపి వాదన. ఆత్మకథ పేరుతో కాంగ్రెస్ రాజకీయం చేయాలని చూస్తుందని ఈ పుస్తకం విడుదల విషయంలో కాంగ్రెస్ నేతలు అల్లుతున్న స్టోరీలు చాలా విడ్డూరంగా ఉన్నాయని బిజెపి కౌంటర్ అటాక్ చేస్తుంది.భారత్‌లో బిలాంగింగ్ పుస్తక పంపెనీదారు ఎవరనే విషయమై ఇప్పటికీ ఇంకా స్పష్టత రాలేదు.

- ఎడిటర్

ఈ సారైనా కేసీఆర్ వస్తారా...

హైదరాబాద్ సెప్టెంబర్ 1, (న్యూస్ పల్స్) తెలంగాణ శాసనసభ, శాసనమండలి వర్షాకాల సమావేశాలకు ముహూర్తం ఖరారైంది. సెప్టెంబర్ 7వ తేదీ సోమవారం ఉదయం 10 గంటల నుంచి అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం కానున్నట్లు శాసనసభ కార్యదర్శి అధికారికంగా సర్కులర్ జారీ చేశారు. ఈ సమావేశాలకు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు అందరూ తప్పనిసరిగా హాజరు కావాలని స్పీకర్ ఆదేశించారు. ప్రతిపక్ష నేత కేసీఆర్ ఈ సమావేశాలకు హాజరుకావాలని సీఎం రేవంత్ రెడ్డి స్వయంగా సవాల్ విసిరినప్పటికీ, కేసీఆర్ వచ్చే అవకాశం లేకపోవడంతో బీఆర్ఎస్ పోరాట భారాన్ని కేటీఆర్, హరీష్ రావు తమ భుజస్కంధాలపై వేసుకొని సభలో ప్రభుత్వాన్ని ఎండగట్టేందుకు వ్యూహాలు రచిస్తున్నారు.ఈ సారి అసెంబ్లీ వేదికగా ప్రధానంగా ప్రజా సమస్యలు, గ్యారంటీల అమలుపై రసాభాస జరిగే సూచనలు కనిపిస్తున్నాయి. ముఖ్యంగా దివ్యాంగులు, వృద్ధుల పెన్షన్ల పెంపు , బకాయిల చెల్లింపు, నిరుద్యోగులకు జాబ్ క్యాలెండర్, రైతు భరోసా నిధులు, 24 గంటల విద్యుత్ సరఫరా వంటి అంశాలపై ప్రభుత్వాన్ని నిలదీసేందుకు బీఆర్ఎస్ సిద్ధమైంది. దీనికి తోడు వివాదాస్పదంగా మారిన సెక్షన్ 22-ం భూముల వ్యవహారం, భూసేకరణ అంశాలను సభలో అస్త్రాలుగా మలుచుకోవడానికి విపక్షాలు కసరత్తు చేస్తున్నాయి.మరోవైపు, ప్రతిపక్షాల విమర్శలను సమర్థవంతంగా తిప్పికొట్టేందుకు అధికార కాంగ్రెస్ పక్కా వ్యూహంతో అడుగులు వేస్తోంది. గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలోని లోపాలు, కృష్ణా-గోదావరి జలాల వివాదాలు , భూ కేటాయింపులపై ప్రతిపక్షాన్ని కౌంటర్ చేసేందుకు మంత్రులు సమాధానాలు సిద్ధం చేసుకుంటున్నారు. అన్నింటికీ మించి, చట్టసభల్లో యువతకు ప్రాతినిధ్యం పెంచేందుకు వీలుగా అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల కనీస వయసును 25 ఏళ్ల నుంచి 21 ఏళ్లకు తగ్గించాలని కేంద్రాన్ని కోరుతూ సీఎం రేవంత్ రెడ్డి సభలో ఒక చారిత్రాత్మక తీర్మానాన్ని ప్రవేశపెట్టే అవకాశాలు కనిపిస్తున్నాయి.సభ ప్రారంభమైన తొలి రోజే జరిగే బిజినెస్ అడ్వైజరీ కమిటీ



సమావేశంలో ఈ సెషన్ ఎన్ని రోజులు నిర్వహించాలనే దానిపై స్పష్టత రానుంది. క్షేత్రస్థాయిలో ప్రభుత్వంపై ఉన్న అసంతృప్తిని సభలో గళమెత్తాలని కేటీఆర్, హరీష్ రావు బృందం భావిస్తుండగా, తమ రెండేళ్ల పాలనా విజయాలు , సంక్షేమ కార్యక్రమాలను అసెంబ్లీ వేదికగా ఎత్తిచూపేందుకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. ప్రభుత్వం పదేళ్లలో పేదలకు ఇళ్లు ఇవ్వలేదని, 1000 ఎకరాల్లో కేసీఆర్, 100 ఎకరాల్లో కేటీఆర్, జన్వాడలో 50 ఎకరాల్లో కవిత ఫామ్‌హౌస్ కట్టుకున్నారని ఆరోపించారు. అంబర్‌పేటలో పదెకరాల్లో నిరుపేదల కోసం ఇందిరమ్మ ఇళ్లను కట్టిస్తున్నామని ప్రకటించారు. ఆక్రమణలకు గురైన బతుకమ్మ కుంటను పునరుద్ధరించామని, చెరువులు, ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణ కోసమే హైడ్రాను తీసుకువచ్చామని పేర్కొన్నారు. పేదల ఆత్మగౌరవం అయిన రేషన్ కార్డు ఇవ్వాలని ఏనాడైనా ఆలోచించారా..? అని కేసీఆర్‌ను ప్రశ్నించారు.ప్రతిపక్ష నాయకుడిగా కేసీఆర్ తన బాధ్యతలను పూర్తిగా విస్మరించారని రేవంత్ రెడ్డి విమర్శించారు. ప్రతిపక్ష హోదాలో ఆయన భద్రత, వసతుల కోసం ప్రభుత్వం రూ.21 కోట్లకు పైగా ఖర్చు చేస్తున్నప్పటికీ, కేసీఆర్ 1000 రోజులుగా అసెంబ్లీకి గానీ, ప్రజల్లోకి గానీ రాకుండా ఫాంహౌస్‌కే పరిమితమయ్యారని అన్నారు. ప్రజల సొమ్ముతో కోటి రూపాయల పైగా జీతం, సదుపాయాలు పొందుతూ ప్రజల పట్ల నిర్లక్ష్యంగా ఉన్న కేసీఆర్ వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. రాబోయే అసెంబ్లీ సమావేశాల్లో పదేళ్ల బీఆర్ఎస్ పాలన వర్సెస్ 1000 రోజుల కాంగ్రెస్ పాలనపై ప్రత్యక్ష చర్చకు తాము సిద్ధంగా ఉన్నామని, కేసీఆర్ అసెంబ్లీకి వచ్చి చర్చలో పాల్గొనాలని సవాల్ విసిరారు. బీఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణను రూ.8.11 లక్షల కోట్ల అప్పుల్లో నెట్టి ఆర్థిక వ్యవస్థను దివాళా తీయించిందన్నారు. 5.5 లక్షల మంది ఉద్యోగులు, కాంట్రాక్ట్ సిబ్బందికి ప్రతినెలా 1వ తేదీన లేదా 5వ తేదీకల్లా క్రమం తప్పకుండా జీతాలు చెల్లిస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి వివరించారు. రిటైర్మెంట్ బకాయిల కింద రూ.6,000 కోట్లు విడుదల చేశామని, ఉద్యోగుల ఆరోగ్య భద్రత కార్డులను పునరుద్ధరించామని తెలిపారు. తమ 1000 రోజుల ప్రజా పాలనలో 72,000 ఉద్యోగాలను పారదర్శకంగా భర్తీ చేశాం. స్కిల్స్, స్పోర్ట్స్ యూనివర్సిటీలను స్థాపించామని చెప్పారు. ఉచిత విద్యుత్, రూ.20,617 కోట్ల రైతు రుణమాఫీ సహా వ్యవసాయ రంగానికి రూ.1.70 లక్షల కోట్లు ఖర్చు చేశామన్నారు. తమ 1000 రోజుల సంక్షేమ పాలనలో పేదలు, దళితులు, బీసీలకు పెద్దపీట వేశామని సీఎం ఉద్ఘాటించారు. సెక్రటేరియట్ వద్ద రాజీవ్ గాంధీ విగ్రహంతో పాటు సర్దార్ సర్వాయి పాపన్న, నెక్లెస్ రోడ్డులో జ్యోతిబా ఫూలే విగ్రహాలను ప్రతిష్టించామని గుర్తుచేశారు. సామాజిక న్యాయంలో భాగంగా 1000 రోజుల్లోనే ఎస్సీ వర్గీకరణ సమస్యను పరిష్కరించడమే కాకుండా, 1931 తర్వాత దేశంలోనే తొలిసారిగా తెలంగాణలో బీసీ కులగణన సర్వేను విజయవంతంగా పూర్తి చేసి కేంద్రానికి సవాల్ విసిరామని తెలిపారు. రాజకీయ పదవుల్లో బలహీన వర్గాల నాయకులకు, ఉద్యమకారులకు సముచిత స్థానం కల్పించామని పేర్కొంటూ.. మహేష్ గౌడ్‌ను పీసీసీ అధ్యక్షుడిగా, పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్‌లను మంత్రులుగా, అద్దంకి దయాకర్‌ను ఎమ్మెల్సీగా నియమించామని ప్రస్తావించారు.

వైసీపీ తెలంగాణ నేతగా కోమటిరెడ్డి...?

నల్గొండ సెప్టెంబర్ 1, (న్యూస్ పల్స్) వైసీపీ పార్టీ ఎన్ఆర్ఐ టీమ్ ప్రతినిధులు నిర్వహించిన ప్రత్యక్ష ట్విట్టర్ స్పేస్ లో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో ప్రజా సమస్యలు పూర్తిగా పక్కదారి పడుతున్నాయని, ఈ తరుణంలో మార్పు దిశగా బలమైన అడుగులు వేయాల్సిన అవసరం వచ్చిందని ఆయన అభిప్రాయపడ్డారు. తెలంగాణలో ప్రజలకు మేలు చేసే ఒక బలమైన రాజకీయ వేదికను పునర్నిర్మించేందుకు సన్నాహాలు చేస్తున్నానని, అందుకే గత కొన్ని నెలలుగా ప్రభుత్వం తీసుకుంటున్న ప్రజా వ్యతిరేక నిర్ణయాలను నిర్భయంగా ఖండిస్తున్నానని రాజగోపాల్ రెడ్డి చెప్పుకొచ్చారు.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, దివంగత నేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రజా సంక్షేమ పంథానే తనకు ఆదర్శమని ఈ వేదికగా రాజగోపాల్ రెడ్డి చెప్పుకొచ్చారు. ప్రస్తుతం తెలంగాణలో సంక్షేమ వ్యవస్థలు దెబ్బతిన్నాయని ఆవేదన వ్యక్తం చేసిన ఆయన, విద్యా రంగానికి ఎంతో కీలకమైన ఫీ రీయింబర్స్‌మెంట్ బకాయిలను కూడా ప్రభుత్వం చెల్లించలేని దయనీయమైన పరిస్థితి నెలకొందని విమర్శించారు. రాజకీయాన్ని కేవలం వ్యాపారంగా మార్చుకుని, పైసలు సంపాదించడమే ధ్యేయంగా వచ్చిన వాళ్లు రాజకీయాల్లో శాశ్వతంగా నిలబడలేరని చెప్పుకొచ్చారు.ఒకప్పుడు నగరాలకే పరిమితమైన అవినీతి, నేడు గ్రామీణ స్థాయి వరకు పాకిందని ఆందోళన వ్యక్తం చేశారు. రైతు బంధు లాంటి పథకాల ద్వారా ప్రభుత్వం ఒక చేతితో రైతులకు ఆర్థిక సాయం అందిస్తున్నట్లు నటిస్తూనే, మరో చేతితో గల్లీ గల్లీలో ఉన్న బెల్ట్ షాపుల ద్వారా మద్యం విక్రయాలు పెంచి ఆ డబ్బును ప్రజల నుంచి దారుణంగా గుంజుకుంటోందని ఆరోపించారు. ప్రభుత్వ విధానాలు ప్రజలకు సంక్షేమం అందించడానికి బదులు తీవ్ర నష్టాన్ని చేకూరుస్తున్నాయని మండిపడ్డారు.గత వైఎస్సార్ స్వర్ణయుగాన్ని మళ్లీ ప్రజలకు అందుబాటులోకి తెచ్చేలా త్వరలోనే ఒక సంచలనాత్మక నిర్ణయంతో కూడిన ప్రజా రాజకీయ కార్యాచరణను ప్రకటిస్తానని స్పష్టం చేశారు. రాజశేఖర్ రెడ్డి ఆశయాల సాధన కోసం తెలంగాణ గడ్డపై వైఎస్ఆర్‌సీపీని తిరిగి బలోపేతం చేసి, రాష్ట్ర రాజకీయ చిత్రపటంలో కచ్చితంగా విప్లవాత్మకమైన మార్పు తీసుకువస్తానని చెప్పారు. అంటే వైఎస్ఆర్‌సీపీని ఆయన తెలంగాణలో ప్రారంభించి దానికి నాయకత్వం వహించే దిశగా ఆలోచిస్తున్నారని అనుకోవచ్చు.రాజగోపాల్ రెడ్డి రాజకీయ ప్రయాణాన్ని పరిశీలిస్తే.. ఆయన నిత్యం ఒక సొంత ఇమేజ్, అగ్రెసివ్ మార్క్ రాజకీయం కోరుకునే నాయకుడు. గతంలో కాంగ్రెస్ నుంచి బీజేపీలోకి, మళ్లీ అక్కడ నుంచి కాంగ్రెస్‌లోకి రావడం వెనుక ఆయన ఆశించిన రాజకీయ ప్రాధాన్యతే ముఖ్యం. ప్రస్తుతం తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వంలో మంత్రివర్గ విస్తరణ నిరంతరం ఆలస్యం కావడం, తనకు మంత్రి పదవి దక్కకపోవడం పట్ల ఆయన వర్గం తీవ్ర తీవ్ర అసంతృప్తితో ఉంది. ఈ నేపథ్యంలో రేవంత్ రెడ్డి నాయకత్వానికి పోటీగా లేదా తన ఉనికిని చాటుకునేందుకు వైఎస్సార్ భావజాలాన్ని ప్లాట్‌ఫారమ్‌గా ఎంచుకోవడం ఆయన వ్యూహంలో భాగంగా కనిపిస్తోంది. వైఎస్సార్ పేరు తెలంగాణలో ఇప్పటికీ కొంతమంది ఓటర్లలో సానుభూతిని నింపగలదని ఆయన భావిస్తున్నారు. తెలంగాణలో ఇప్పటికీ ఉమ్మడి ఖమ్మం, నల్గొండ, రంగారెడ్డి జిల్లాల్లో వైఎస్సార్‌పై ఉన్న అభిమానం అంతరించిపోలేదు. కాంగ్రెస్, బీఆర్ఎస్‌లలో అసంతృప్తిగా ఉన్న ద్వితీయ శ్రేణి నేతలను, పాత వైఎస్సార్‌సీపీ క్యాడర్‌ను ఒక తాటిపైకి తెచ్చి సొంత సైన్యాన్ని నిర్మించుకోవడానికి రాజగోపాల్ రెడ్డికి ఇది ఉపయోగపడవచ్చు. ఏ నిర్ణయమైనా ధైర్యంగా తీసుకునే ఫైటింగ్ నెచర్ రాజగోపాల్ రెడ్డి సొంతం. సొంతంగా నిర్ణయాలు తీసుకోవడానికి వెనుకాడని ఆయన నైజం.. తెలంగాణలో ఒక ప్రాంతీయ ప్రత్యామ్నాయాన్ని నిర్మించడానికి కావాల్సిన ఆర్థిక, రాజకీయ సత్తాను ఇస్తుంది. ఏపీకి చెందిన వైఎస్సార్‌సీపీ జెండాతో తెలంగాణలో రాజకీయం చేయడం ఎంత ప్రమాదకరమో షర్మిల అనుభవాలు నిరూపించాయి. ఏపీ కేంద్రీకృత పార్టీగా ముద్రపడిన వైఎస్సార్‌సీపీని తెలంగాణలో రీ-ఓపెన్ చేస్తే, కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీలు ఆయనపై

ఆంధ్రా పార్టీ అనే బలమైన తెలంగాణ సెంటిమెంట్ దాడిని విసిరే అవకాశం ఉంది.ప్రస్తుతానికి రాజగోపాల్ రెడ్డి వేస్తున్న అడుగులు కాంగ్రెస్ అధిష్ఠానంపై ఒత్తిడి పెంచే వ్యూహంలో భాగమని కొందరు విశ్లేషిస్తున్నారు. ఒకవేళ కాంగ్రెస్ కేబినెట్ పదవి ఇవ్వకపోతే, ఆయన కాంగ్రెస్‌ను వీడి సొంత దారి చూసుకోవడం ఖాయం. కానీ నేరుగా వైఎస్సార్‌సీపీ జెండా పట్టుకుంటారా లేక వైఎస్సార్ పేరుతో కొత్త రాజకీయ వేదికను ఏర్పాటు చేసి వైఎస్సార్‌సీపీ మద్దతు తీసుకుంటారా అనేది వేచి చూడాలి. తెలంగాణ రాజకీయాల్లో వాక్యూమ్ ఉందనే భావనలో రాజగోపాల్ రెడ్డి ఉన్నారు. వైఎస్సార్‌సీపీ ని తెలంగాణలో పునరుద్ధరించడం అత్యంత సాహసోపేతమైన అడుగు. ఈ రిస్క్ చేసి ఆయన తెలంగాణలో కొత్త రాజకీయ సమీకరణాలకు తెరతీస్తారా లేదా మంత్రివర్గ విస్తరణ వరకు వేచి చూస్తారా అన్నదే రాబోయే రోజుల్లో తేలనుంది.

విద్యార్థుల జీవితాలతో ఆటలాడుకుంటున్న ప్రభుత్వానికి గట్టిగా బుద్ధి చెప్పాలి...

మాజీమంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్



హైదరాబాద్,పెండింగ్ లో ఉన్న ఫీజు రీ యంబర్స్ మెంట్ బకాయిలను వెంటనే చెల్లించేలా ప్రభుత్వం పై వత్తిడి తేవాలని ఏబీవీపీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ కు విద్యార్థులు వినతిపత్రం అందజేసారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం సకాలంలో ఫీజు రీ యంబర్స్ మెంట్ లు చెల్లించకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. చదువు పూర్తయిన ఫీజులు చెల్లించలేదని విద్యా సంస్థల యాజమాన్యాలు సర్టిఫికెట్ లను ఇవ్వడం లేదు. కేసీఆర్ ప్రభుత్వం లో ఏ రోజు ఇలాంటి పరిస్థితులు రానీయలేదు. ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా విద్యార్థులే కాదు... తల్లిదండ్రులు కూడా మానసిక వత్తిడులకు గురవుతున్నారు ఈ నెల 7 నుండి ప్రారంభమయ్యే అసెంబ్లీ సమావేశాలలో ఫీజు రీ యంబర్స్ మెంట్ పై ప్రభుత్వం పై వత్తిడి తీసుకోస్తాం. రాష్ట్రంలో ని విద్యార్థులకు బి ఆర్ ఎస్ పార్టీ అండగా ఉంటుంది. బకాయి ఫీజు రీయంబర్స్ మెంట్ నిధులు విడుదల చేసే వరకు ప్రభుత్వం పై పోరాడతాం. ప్రభుత్వం మెడలు వంచి ఫీజు రీ యంబర్స్ మెంట్ నిధులు విడుదల చేయిస్తాం. విద్యార్థులు సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం పై ఐక్య పోరాటాలు నిర్వహించాలని అన్నారు.

అధికారులు వస్తుంటారు.. పోతుంటారు.. కానీ నేను లోకల్

ఖైరతాబాద్ ,అధికారులు వస్తుంటారు.. పోతుంటారు.. కానీ తాను లోకల్ అని ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ అన్నారు. ఇటీవల నిర్వహించిన ఇందిరమ్మ ఇళ్ల డ్రా కార్యక్రమంలో అధికారులు ప్రోటోకాల్ పాటించలేదని ఆయన ఆరోపించారు. ఆదర్శ్‌నగర్‌లోని న్యూ ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. హౌసింగ్ బోర్డు ఎండీ గౌతమ్ వ్యవహరిస్తున్న తీరు వల్ల ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తోందని దానం నాగేందర్ విమర్శించారు. మొదటి విడతలో ఖైరతాబాద్ నియోజకవర్గానికి 480 ఇళ్లు కేటాయించాల్సి ఉండగా.. కేవలం 120 ఇళ్లనే కేటాయించారని, మిగిలిన 360 ఇళ్లు ఎక్కడికి పోయాయని ప్రశ్నించారు. తాను కార్యక్రమానికి రాకముందే డ్రా నిర్వహించి, నియోజకవర్గానికి సంబంధం లేని వారికి ఇళ్లు కేటాయించారని ఆరోపించారు. ఇదే విధంగా పాతబస్తీ ఎమ్మెల్యేల విషయంలో వ్యవహరిస్తే వారు దాడులు చేసేవారని వ్యాఖ్యానించారు. గతంలో తాను ఓ అధికారిపై దురుసుగా వ్యవహరించినందుకు జైలుకు వెళ్లాల్సి వచ్చిందని, మరోసారి అలాంటి పరిస్థితికి తనను దిగజార్చొద్దని అధికారులను హెచ్చరించారు. హౌసింగ్ బోర్డు ఎండీ వ్యవహారంపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ఫిర్యాదు చేస్తానని, ఈ అంశాన్ని అసెంబ్లీలోనూ ప్రస్తావిస్తానని దానం నాగేందర్ తెలిపారు.

హిజ్రాలు దందా మాములుగా లేదుగా...

రంగారెడ్డి, సెప్టెంబర్ 1, (న్యూస్ పల్స్)గతంలో రైళ్లలో మాత్రమే హిజ్రాలు కనిపించేవారు. ప్రయాణికులనుంచి డబ్బులు వసూలు చేసేవారు. డబ్బులు ఇవ్వకపోతే వీరంగం సృష్టించేవారు. హిజ్రాల తాకిడి పెరిగిపోవడంతో రైల్వే శాఖ అధికారులకు ప్రయాణికులు ఫిర్యాదు చేశారు.. రైల్వే శాఖ ఎంతగా కట్టడి చేసేందుకు ప్రయత్నించినప్పటికీ ఉపయోగం లేకుండా పోయింది.రైళ్లను దాటి ఇప్పుడు హిజ్రాలు ఏకంగా గ్రామాల మీద పడుతున్నారు. పెళ్లిళ్లు లేదా ఏదైనా వేడుకలు చేసుకుంటే అక్కడికి వచ్చి వీరంగం సృష్టిస్తున్నారు. డబ్బులు ఇవ్వకపోతే అసభ్యకరమైన పదజాలాన్ని ఉపయోగిస్తున్నారు. అంతేకాదు ఇంకా రాయడానికి వీలైన దుర్మార్గమైన చేష్టలకు పాల్పడుతున్నారు. హిజ్రాల వ్యవహార శైలి వల్ల ఇబ్బంది పడ్డవారు పోలీసులకు ఫిర్యాదులు కూడా చేస్తున్నారు. ఆ హిజ్రాలను గుర్తించి పోలీసులు కౌన్సిలింగ్ ఇచ్చి పంపిస్తున్నారు. ఆయనప్పటికీ హిజ్రాల వ్యవహార శైలి మారిపోవడం లేదు. పైగా ఆశీర్వాదం పేరుతో హిజ్రాలు శుభకార్యాలు జరిగే చోటుకు వస్తున్నారు. అడిగినంత ఇవ్వకపోతే వీరంగం సృష్టిస్తున్నారు.తాజాగా తెలంగాణ రాష్ట్రంలో ఓ ప్రాంతంలో ఓ కుటుంబానికి చెందినవారు వివాహం నిర్వహిస్తున్నారు. ఆ వేడుకను అంగరంగ వైభవంగా జరుపుతున్నారు. వేడుక జరిగే ఫంక్షన్ హాల్ వద్దకు హిజ్రాలు వచ్చారు. డబ్బులు డిమాండ్ చేశారు. ఏకంగా 50,000 ఇవ్వాలని కోరారు. దానికి ఆ వివాహం జరిగే కుటుంబ సభ్యులు ఒప్పుకోలేదు. పైగా ఫంక్షన్ హాల్ తలుపు వద్ద కూర్చున్నారు. చివరికి 20000 ఇస్తామని చెబితే హిజ్రాలు ఊరుకోలేదు. బూతులతో రెచ్చిపోయారు. అంతేకాదు మరో 10 మందిని పిలిపించుకొని హంగామా సృష్టించారు. చివరికి 35000 తీసుకొని వెళ్ళిపోయారు. ఈ విషయాన్ని హైదరాబాద్ నగరానికి చెందిన ఒక వ్యక్తి సోషల్ మీడియా వేదికగా బయటపెట్టాడు.''హిజ్రాల దూకుడుకు అడ్డుకట్ట వేసే మార్గం లేదా. తెలంగాణ పోలీసులు వారిని ఏమీ చేయలేరా.

నూతన పెన్షన్ విధానం రద్దు- పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలి

భోజన విరామంలో ఉద్యోగులు నల్ల బ్యాడ్జీలతో నిరసన



రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల మ్యానిఫెస్టో హామీని అమలు చేయాలి

నాగర్ కర్నూల్ జిల్లా: ప్రతినిధి తెలంగాణ పవర్ (సెప్టెంబర్ 01): నూతన పెన్షన్ విధానం అమలు పరచబడిన తేదీ మొదటి సెప్టెంబర్ దినాన్ని పురస్కరించుకొని నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల ముందు మంగళవారం ఉద్యోగులు మధ్యాహ్నం విరామ సమయంలో నల్ల బ్యాడ్జి ధరించి నిరసనను వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ పెన్షన్ ఉద్యోగుల రాజ్యాంగబద్ధ హక్కు, జూూ రద్దు, ూూ ముద్దు అందుకే ఓ పి ఎస్ అమలు చేయాలి అని అన్నారు. టీజీవో పిలుపుమేరకు రాష్ట్రవ్యాప్తంగా నేడు " పెన్షన్ విద్రోహ దినం" ఉద్యోగులు నల్ల బ్యాడ్జీలతో నిరసన కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని, ఈ సందర్భంగా సిపిఎస్ విధానానికి వ్యతిరేకంగా, పాత పెన్షన్ విధానాన్ని ఓ పి ఎస్ పునరుద్ధరించాలని ఉద్యోగులు డిమాండ్ చేస్తూ నిరసన నినాదాలు చేశారు.

అదేవిధంగా దేశంలో 1, జనవరి 2004లో నూతన పెన్షన్ విధానము అమలు పరచడం జరిగినది దానిని అనుసరించి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో 1 సెప్టెంబర్ 2004 నుంచి నూతన పింఛన్ విధానాన్ని అమలు పరచడం జరిగినది దానికి అనుగుణంగా ప్రభుత్వం ప్రభుత్వ ఉత్తర్వులు 653ఽ654తేదీ 22.9.2004 ద్వారా మార్గ దర్శకాలు విడుదల చేసి నూతన పెన్షన్ విధానాన్ని అమలుపరిచినారు, నూతన పెన్షన్ వల్ల చాలా ఇబ్బందులు పడవలసిన పరిస్థితి వస్తుందని వెంటనే పెన్షన్ రాని న్యూ పెన్షన్ సిస్టంను రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని కోరుతూ తమ నిరసనను తెలిపారు.

ఈ కార్యక్రమంలో నిరసన తెలిపిన ఉద్యోగులు ప్రిన్సిపాల్ రవి ప్రకాష్,టి జి ఓ ఆర్గనైజింగ్ సెక్రటరీ యండి యూనుస్, , పబ్లిసిటీ కార్యదర్శి, రాజేశ్వర్,ఎస్కే షఫీ నరేందర్ గౌడ్, తస్కెన్,హిఫసా,ఖుర్షీద్,శిరీష,సత్యం,మంజుల,రాజయ్య,తుకారం,కిరణ్,కృష్ణయ్య, బాలేశ్వరమ్మ, తదితరులు పాల్గొన్నారు.

ఆదివాసి మహిళ శిరీష పై అత్యాచారం చేసి హత్య చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలి

పెద్దగ్రోని ఆదిలక్ష్మి



భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి సెప్టెంబర్ 01 తెలంగాణ పవర్ : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ములకలవల్లి మండలం చాటిగూడెం గ్రామానికి చెందిన శిరీష అనే నర్సు బతుకుతెరువు కోసం హైదరాబాదులో హాస్పిటల్లో పనిచేస్తుండగా విశ్రాంతి కోసం రూమ్ కి వెళ్ళిన శిరీషపై విశ్రాంతి గదిలోకి వెళ్లి అత్యాచారం చేసి చంపేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని ప్రగతిశీల మహిళా సంఘం పి ఓ డబల్యూ జిల్లా అధ్యక్షురాలు పెద్దగ్రోని ఆదిలక్ష్మి అన్నారు.అశ్వాపురం సెంటర్లో మంగళవారం లో నిరసన కార్యక్రమం డివిజన్ నాయకురాలు కామ్రేడ్ కొట్టెం రాధ అధ్యక్షతన జరిగిన నిరసన కార్యక్రమాన్ని ఉద్దేశించి కామ్రేడ్ ఆదిలక్ష్మి మాట్లాడుతూ హైదరాబాద్ తుక్కుగుడాలోని ప్రైవేట్ ఆస్పత్రిలో పనిచేస్తున్న నర్స్ శిరీష శుక్రవారం తన విశ్రాంతి గదిలో ఉండగా సైనా ఉలా అనే వ్యక్తి బలవంతంగా రూమ్ లోకి వెళ్లి అత్యాచారం చేసి హత్య చేయడానికి తీవ్రంగా ఖండించాలని ఆమె అన్నారు. 80 ఏళ్ల స్వతంత్ర భారతదేశంలో ఇప్పటివరకు ఆడపిల్ల ఒంటరిగా ఉండే పరిస్థితి డ్యూటీలు చేసే పరిస్థితి బయట తిరిగే పరిస్థితి లేదని వారు అన్నారు. అంత ముందు నిర్భయ మొన్న ఆర్జికే ఈరోజు హైదరాబాదులో జరిగే ఘటనలు ఆడపిల్లలను భయభ్రాంతులకు గురిచేస్తున్నాయని ఆ మహిళలకు రక్షణ లేకుండా పోతుందని వారన్నారు. మహిళలకు పనిచేసే ప్రదేశాలలో బయట రక్షణ కల్పించాలని శిరీషను అత్యాచారం చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రగశీల మహిళా సంఘం జిల్లా ఉపాధ్యక్షురాలు కల్తీ రాములమ్మ, జిల్లా నాయకురాలు రాపర్తి లక్ష్మి,,మణుగూరు డివిజన్ కార్యదర్శి కొట్టశీ రాధా,విజయ, భద్రమ్మ, సునీత, నర్సమ్మ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ కార్యాలయంపై దాడి.. ప్రజాస్వామ్యంపై దాడే..

బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ప్రతాప్ రామకృష్ణ

వేములవాడ, సెప్టెంబర్ 01 : నాంపల్లిలోని బీజేపీ తెలంగాణ రాష్ట్ర కార్యాలయం పై యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు చేసిన దాడిని తీవ్రంగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ప్రతాప రామకృష్ణ ఖండించారు. మంగళవారం విలేకరుల సమావేశంలో ప్రతాప రామకృష్ణ మాట్లాడుతూ బీజేపీ కార్యాలయంపై దాడి అత్యంత అప్రజాస్వామిక చర్య అని, రాజకీయంగా, ప్రజాస్వామ్య పద్ధతిలో బీజేపీని ఎదుర్కొనే ధైర్యం లేకే పార్టీ కార్యాలయంపై దాడికి పాల్పడ్డారని అన్నారు. పార్టీ కార్యాలయంపై దాడి చేయడం అంటే బీజేపీపై మాత్రమే దాడి చేయడం కాదని, ప్రజాస్వామ్య వ్యవస్థపై దాడి చేయడమేనని అన్నారు. దాడికి పాల్పడిన వారిని గుర్తించి వెంటనే కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అధికారంలో ఉన్నామనే అహంకారంతో ప్రతిపక్ష పార్టీల కార్యాలయాలు, నాయకులు, కార్యకర్తలపై దాడులు చేస్తే ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు.

ఇకపై బీజేపీ నాయకులు, కార్యకర్తలు, పార్టీ కార్యాలయాలపై దాడులకు పాల్పడితే చూస్తూ ఊరుకోబోమని స్పష్టం చేశారు. రాజకీయ హింసకు స్వస్తి పలికి ప్రజాస్వామ్య విలువలను కాపాడాలని, దాడులకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో బిజెపి కౌన్సిలర్ కుమ్మరి శంకర్, బిజెపి పట్టణ అధ్యక్షులు రాపెల్లి శ్రీధర్, బిజెపి నాయకులు రేగుల మల్లికార్జున్, సంటి మహేష్, బిజెపి నాయకులు పాల్గొన్నారు



ఐఅండ్ పీఆర్ జేడీ జగన్ కు అడిషనల్ డైరెక్టర్ గా పదోన్నతి

-అభినందనలు తెలియజేసిన టీడబ్ల్యూజేఎఫ్ నేతలు



హైదరాబాద్, సెప్టెంబర్ 01: రాష్ట్ర సమాచార, పౌరసంబంధాల శాఖ అడిషనల్ డైరెక్టర్ గా పదోన్నతి పొందిన జాయింట్ డైరెక్టర్ డి ఎస్. జగన్ కు తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్

(టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య అభినందనలు తెలియజేశారు. మంగళవారం ఆయన పలువురు ఫెడరేషన్ నాయకులతో కలిసి మాసబ్ ట్యాంక్ లోని సమాచార భవన్ (ఐఅండ్ పీఆర్ కార్యాలయం) లో జగన్ ను కలిసి పూలబోకే అందజేసి అభినందనలు తెలియజేశారు. సోమయ్య తో పాటు ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తన్నీరు శ్రీనివాస్, జాతీయ కౌన్సిల్ సభ్యులు కుంచం శ్రీనివాస్, యర్రమిల్లి రామారావు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు కె.పాండురంగారావు, హైదరాబాద్ జిల్లా కన్వీనర్ వి. రవికుమార్, రంగారెడ్డి జిల్లా నాయకులు నంబి పర్వతాలు, గోవింద్ నాయక్, ఎం. రవికుమార్ తదితరులు నూతన అడిషనల్ డైరెక్టర్ జగన్ కు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య మాట్లాడుతూ, సమాచార శాఖలో వివిధ హోదాల్లో పనిచేసిన డిఎస్ జగన్ కు డిప్యూటీ డైరెక్టర్ గా పదోన్నతి లభించడం అభినందనీయమని అన్నారు. రాష్ట్రంలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను ఆయన ఈ సందర్భంగా జగన్ దృష్టికి తీసుకువెళ్ళి త్వరితగతిన పరిష్కరించాలని కోరారు.

ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం

ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు



భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి సెప్టెంబర్ తెలంగాణ పవర్ : మణుగూరు మండలం మున్సిపాలిటీ పరిధిలోని వినాయక్ నగర్, సుందరయ్యనగర్ ప్రాంతాల్లో సుమారు రూ.70 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మంగళవారం భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. సీసీ రోడ్ల నిర్మాణంతో ఆయా ప్రాంతాల ప్రజలకు రాకపోకలు మరింత సౌకర్యవంతంగా మారనున్నాయని పేర్కొన్నారు.

నియోజకవర్గంలో ప్రజల అవసరాలకు అనుగుణంగా రోడ్లు, డ్రైనేజీలు, తాగునీరు తదితర మౌలిక వసతుల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్, ఎంపీడీవో, ఏఈ, టౌన్ అధ్యక్షులు కురం రవి ముదిరాజ్, జిల్లా ముఖ్య నాయకులు, సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు, రాష్ట్ర నాయకులు, యూత్ నాయకులు, గుమాస్తాల సంఘం నాయకులు, మహిళా నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ కార్యాలయంపై దాడి. ప్రజాస్వామ్యంపై దాడి

కళ్లెం నవజీవన్ రెడ్డిని ముందస్తుగా హౌస్ అరెస్ట్

తెలంగాణ పవర్ న్యూస్ హయత్ నగర్ డివిజన్ ఎల్బీనగర్ సెప్టెంబర్: భారతీయ జనతా పార్టీ కార్యాలయంపై యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు దాడి చేసి, నలుపు రంగు పూయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం. రాజకీయంగా ఎదుర్కోలేక దాడులకు పాల్పడటం కాంగ్రెస్ పార్టీ అసహనానికి నిదర్శనం.

ఈ ఘటనకు నిరసనగా భారతీయ జనతా పార్టీ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు మంగళవారం మధ్యాహ్నం 2 గంటలకు ట్యాంక్ బండ్ వద్ద నిర్వహించనున్న నిరసన కార్యక్రమానికి హాజరుకాకుండా అడ్డుకునే ఉద్దేశంతో హయత్‌నగర్ మాజీ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి గారిని మరియు హయత్‌నగర్ బీజేపీ శ్రేణులను ముందస్తుగా హౌస్ అరెస్ట్ చేసి, హయత్‌నగర్ పోలీస్ స్టేషన్‌కు తరలించడం జరిగింది.

ఈ సందర్భంగా కళ్లెం నవజీవన్ రెడ్డి గారు మాట్లాడుతూ.. "బీజేపీ కార్యాలయంపై దాడి చేయడం ప్రజాస్వామ్యంపై దాడి చేయడమే. దాడులు, నిర్బంధాలతో బీజేపీ నాయకులు, కార్యకర్తలను భయపెట్టలేరు. శాంతియుతంగా నిరసన తెలిపే మా ప్రజాస్వామ్య హక్కును అడ్డుకోవడం అప్రజాస్వామిక చర్య అని బీజేపీ శ్రేణులను హౌస్ అరెస్ట్ చేసినంత మాత్రాన మా పోరాటాన్ని ఆపలేరు. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం, ప్రజల పక్షాన బీజేపీ చేస్తున్న పోరాటం మరింత ఉధృతంగా కొనసాగుతుంది అని వారన్నారు

ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కళ్లెం రవీందర్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి బండారి భాస్కర్, హయత్‌నగర్ మరియు హైకోర్ట్ కాలనీ అధ్యక్షులు గంగాని శ్రీనివాస్, మధుసూదన్ రెడ్డి, తుర్కయంజాల్ తొర్రూర్ డివిజన్ అధ్యక్షులు అలిమినేటి నర్సింహా రెడ్డి, జిల్లా ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి పారంద మహేష్, జిల్లా ఎస్సీ మోర్చా కార్యదర్శి శక్తి సింగ్, జిల్లా కార్యవర్గ సభ్యులు ఇట్టబోయిన నర్సింహా, డివిజన్ ప్రధాన కార్యదర్శి గోవింద చారి, నాయకులు వస్పరి వెంకటేష్, లక్ష్మణ్, తుర్కయంజాల్ మున్సిపాలిటీ నాయకులు రాం రెడ్డి, బ్లదేవ్ రెడ్డి, బాల మల్లేష్, శ్రీనివాస్, రంగా రెడ్డి బీజేవైఎం నాయకులు ఎర్ర ప్రేమ్, భరత్ నాయకులు, మహిళలు యువత కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



పశుసంవర్ధక శాఖ జేడీ వెంకటయ్యకు యాదవ సంఘం సన్మానం



మెదక్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 31, (తెలంగాణ పవర్):జిల్లా పశుసంవర్ధక శాఖ జేడీ సిరికొండ వెంకటయ్య పదవీ విరమణ సందర్భంగా మెదక్ జిల్లా యాదవ సంఘం ఆధ్వర్యంలో ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా అధ్యక్షులు గండి మల్లేష్ యాదవ్ నేతృత్వంలో యాదవ సంఘం ప్రతినిధులు వెంకటయ్యను సన్మానించారు.


ఈ కార్యక్రమంలో పాపన్నపేట మండల అధ్యక్షులు కిష్టయ్య యాదవ్, జిల్లా కార్యవర్గ సభ్యులు చల్ల సత్యం యాదవ్, లక్ష్మణ్ యాదవ్, మెదక్ పట్టణ అధ్యక్షులు జంగిటి బాల్ రాజ్ యాదవ్, నగేష్, భూమయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

రెడ్డిల నిరసన దీక్షను విజయవంతం చేయాలి: అప్పంగారి రాంరెడ్డి



జహీరాబాద్ సెప్టెంబర్ 1: ఈ నెల 8న హైదరాబాద్‌లోని ఇంద్రాపార్క్ వద్ద నిర్వహించనున్న రెడ్డీల నిరసన దీక్షను విజయవంతం చేయాలని రాష్ట్ర రెడ్డి జేఏసీ అధ్యక్షులు అప్పంగారి రాంరెడ్డి కోరారు. జహీరాబాద్ పట్టణంలోని అతిథిఇన్ లో మంగళవారం రెడ్డి సజఘం ఆధ్వర్యంలో దీక్షకు సంబందించిన గోడపత్రికను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా రెడ్డి జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు అప్పంగారి రాంరెడ్డి మాట్లాడుతూ రెడ్ల సమస్యలు, హక్కులు మరియు డిమాండ్ల సాధన కోసం నిర్వహిస్తున్న ఈ దీక్ష కార్యక్రమానికి తెలంగాణలోని రెడ్డి బంధువులు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. దీక్షకు జహీరాబాద్ ప్రాంతం నుంచి రెడ్లు హాజరుకావాలన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్డి జేఏసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు రవీంధర్ రెడ్డి, కార్యదర్శి భూపాల్ రెడ్డి, జహీరాబాద్ నియెజకవర్గ అధ్యక్షులు జీ. వీరారెడ్డి, ప్రదాన కార్యదర్శి క్రిష్ణరెడ్డి, నాయకులు మొగుడంపల్లి జనార్దన్ రెడ్డి, శంకర్ రెడ్డి, జె.మాదవరెడ్డి, కోత్త నారాయణరెడ్డి, మోహన్ రెడ్డి, ఎంపీ వేంకట్ రెడ్డి, జనార్ధన్ రెడ్డి, పస్తాపూర్ కాసాల కృష్ణ రెడ్డి, కూసిరెడ్డి తదుతరులు పాల్గొన్నారు.

జహీరాబాద్ సబ్ రిజిస్టర్ గా వీవీ గౌడ్ నియామకం



జహీరాబాద్ సెప్టెంబర్ 1:జహీరాబాద్ సబ్ రిజిస్టర్ గా విష్ణువర్ధన్ గౌడ్ నియమితులయ్యారు. వీవీ గౌడ్ మంగళవారం ఛార్జ్ తీసుకున్నారు. చాలా కాలంగా ఇంచార్జి సబ్ రిజిస్టర్ లతోనే పని చేయించారు. ఎట్టకేలకు జహీరాబాద్ కు సబ్ రిజిస్టర్ పర్మనెంట్ గా వచ్చారు. విష్ణువర్ధన్ గౌడ్ పదవి బాధ్యతలను స్వీకరించారు. విధులను సక్రమంగా నిర్వహించాలని ఆఫీస్ స్టాఫ్ కు సూచించారు. వివిగౌడ్ కు ఆఫీస్ స్టాఫ్ ఘన స్వాగతం పలికారు. తమకుతాము పరిచయం చేసుకున్నారు. స్టాఫ్ తో పాటు డాక్యుమెంట్ రైటర్లు కొత్త బాస్ కు సన్మానం చేసారు.

ఈ నెల 12న లోక్ అదాలత్

భారీ సంఖ్యలో కేసుల పరిష్కారానికి సహకరించాలి: సీనియర్ సివిల్ జడ్జి అజయ్ కుమార్

మెట్‌పల్లి, సెప్టెంబర్ 1: ఈ నెల 12న నిర్వహించనున్న లోక్ అదాలత్‌ను విజయవంతం చేయాలని మెట్‌పల్లి సీనియర్ సివిల్ జడ్జి ఆర్. అజయ్ కుమార్ కోరారు. మంగళవారం మండల లీగల్ సర్వీసెస్ అథారిటీ ఆధ్వర్యంలో పోలీసులు, మీడియేషన్ కో-ఆర్డినేటర్లతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అజయ్ కుమార్ మాట్లాడుతూ.. గత లోక్ అదాలత్‌కు పోలీసులు, న్యాయవాదులు అందించిన సహకారం మాదిరిగానే ఈసారి కూడా పెద్ద సంఖ్యలో కేసుల పరిష్కారానికి సహకరించాలని కోరారు. లోక్ అదాలత్ ద్వారా కక్షిదారులు తమ కేసులను సత్వరంగా పరిష్కరించుకునే అవకాశం ఉంటుందని, తద్వారా సమయం, ఖర్చు ఆదా అవుతుందని తెలిపారు. పెండింగ్‌లో ఉన్న కేసుల పరిష్కారానికి పోలీసులు, న్యాయవాదులు, మీడియేషన్ కో-ఆర్డినేటర్లు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

ఈ సమావేశంలో జూనియర్ సివిల్ జడ్జి వినుకొండ మాధవి, సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ దయ్యా రాజారాం, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఏలేటి రాంరెడ్డి, ఎస్సైలు కిరణ్ కుమార్, నవీన్ కుమార్, అనిల్ కుమార్, సందీప్ రావు, మీడియేషన్ కో-ఆర్డినేటర్లు ఓజ్జెల శ్రీనివాస్, బక్కూరి రమేష్, పసునూరి శ్రీనివాస్, లోక్ అదాలత్ సభ్యులు జేడీ సుధాకర్, రిటెయినర్ లాయర్లు పుప్పాల భానుమూర్తి, తోగిటి రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.




ఫీచర్ ఫోన్ యూజర్ల కోసం UPI పేమెంట్లనుప్రారంభించిన ఫోన్‌పే

ది ఇంటర్నెట్ లేకుండా క్షణాల్లో డబ్బులు పంపించే, మర్చంట్‌పేమెంట్లు చేసే అవకాశం

భారతదేశ వ్యాప్తంగా ఉన్న ఫీచర్ ఫోన్ యూజర్లు ఇకపై ఇంటర్నెట్కునెక్షన్ లేకుండానే ఖూ× పేమెంట్లు చేయగలిగే సదుపాయాన్నికల్పించేగ్రామీణశీఅవూవ ఖూ× 123ళుఎని లాంచ్ చేస్తున్నట్లు ఫోన్‌పే ఈరోజుప్రకటించింది. దీంతో, భారతదేశంలోని 20 కోట్లకు పైగా ఫీచర్ ఫోన్యూజర్లకు ఖూ× పేమెంట్లను అందుబాటులోకి తెచ్చినమొట్టమొదటి ప్రధాన థర్డ్-పార్టీ అప్లికేషన్ ప్రొవైడర్‌గా (థ్యూూ) ఫోన్‌పే నిలిచింది. ఆర్థిక సమ్మిళితాన్ని పెంపొందించే దిశగా, డిజిటల్ పేమెంట్ల సర్వీస్‌లకు నోచుకోని వర్గాలనూ ఆ పరిధిలోకితీసుకొచ్చేందుకు పడిన ముఖ్యమైన అడుగు ఇది.

ఈ సర్వీస్ అనేది నోకియా, హెచ్ఎండి, లావా ఇంటర్నేషనల్ మరియు ఐటెల్ డివైస్‌లలో ముందుగానే ఇన్‌స్టాల్ అయ్యి వస్తుంది, రానున్న నెలల్లో ఇతర హ్యాండ్‌సెట్ తయారీదారులతో పార్ట్‌నర్‌షిప్‌లు కూడా అందుబాటులోకి రానున్నాయి. ఫీచర్ ఫోన్‌లలో ఖూ× పేమెంట్ల కోసం ప్రత్యేకంగా రూపొందించిన మా స్వంత టెక్నాలజీ స్టాక్‌పై ఆధారపడి ఈ లాంచ్ రూపొందించబడింది.

అత్యంత నమ్మదగినదిగా డిజైన్ చేసిన ఈగ్రామీణశీఅవూవ ఖూ× 123ళుఎ అనేది పటిష్టమైన ఎూమీ-ఆధారిత ఆర్కిటెక్చర్‌ను ఉపయోగిస్తుంది, దీంతో 2+ కనెక్టివిటీ తక్కువగా ఉన్న ప్రాంతాల్లో కూడా లావాదేవీలువిజయవంతంగా పూర్తయ్యేలా చూస్తుంది. ఈ ప్లాట్‌ఫామ్‌లోమొబైల్ నంబర్లు లేదా ఖూ× ఐడిలను ఉపయోగించి, ఎలాంటిఅవాంతరాలు లేకుండా డబ్బును ఒకరికి ఒకరు (గ్రూపి) పంపవచ్చు, అంతేకాకుండా ఖూ× ఐడిలు, ఁూ= కోడ్ స్కానింగ్‌తో వ్యక్తి నుండివ్యాపారికి చేసే (గ్రూ2వీ) పేమెంట్లకు కూడా వీలు ఉంది. పేమెంట్లుచేయడమే కాకుండా, ఫీచర్ ఫోన్ యూజర్లు తమ అకౌంట్లనుమేనేజ్ చేయడం, అకౌంట్



బ్యాలెన్స్‌లను చెక్ చేసుకోవడం, లావాదేవీల హిస్టరీలను చూడటం వంటివి కూడా చేయవచ్చు. రాబోయే అప్‌డేట్‌లలో ఫీచర్ ఫోన్‌లలో ఇంతకుముందుఅందుబాటులో లేని బిల్లు పేమెంట్లు, రీఛార్జ్‌లు, ఆధార్-ఆధారితఖూ× ఆన్‌బోర్డింగ్ వంటి అధునాతన సదుపాయాలను పరిచయంచేయనున్నాము.

వీటికి అదనంగా, సెటప్, యాక్టివేషన్ ప్రక్రియలో ఫీచర్ ఫోన్యూజర్లకు మార్గనిర్దేశం చేయడం కోసం మాటల ద్వారా (వాయిస్-ఫస్ట్), ఖూ× సహాయంతో పనిచేసే హెల్ప్‌లైన్‌ను ఫోన్‌పేఅందుబాటులోకి తెచ్చింది. సంక్లిష్టమైన ×ఒ= మెనూలకు భిన్నంగా, ఈ మాట్లాడుతూ సహాయం అందించే వాయిస్ అసిస్టెంట్ అనేదిఇంగ్లీష్‌తో పాటు 12 భారతీయ భాషలలో పనిచేస్తుంది. మాటలనుప్రాసెస్ చేసే అధునాతన(అడ్వాన్స్‌డ్ స్పీచ్ ప్రాసెసింగ్),ఖూ× రీజనింగ్‌తో పనిచేసే ఈ అసిస్టెంట్ అనేది సురక్షితమైన, సులభమైనఅనుభవం కోసం యాక్టివేషన్ ప్రక్రియను దశలవారీగా వివరించడమేకాకుండా, ఖూ×కి సంబంధించిన సాధారణ సందేహాలకుసమాధానాలను కూడా ఇస్తుంది.

ఈ లాంచ్ గురించి ఫోన్‌పే వ్యవస్థాపకులు, సీఈఓ సమీర్ నిగమ్మాట్లాడుతూ, "గడిచిన దశాబ్దంలో, భారతదేశంలో పేమెంట్లు చేసేవిధానాన్ని ఖూ× పూర్తిగా మార్చేసింది -- ఈ ప్రయాణంలో మొదటిరోజు నుండీ భాగమైనందుకు ఫోన్‌పే గర్విస్తోంది. మేము సాధించినప్రగతిని ఓసారి వెనక్కి తిరిగి చూసుకున్నప్పుడు, ఈ సర్వీస్‌లనుమరింతగా విస్తరించి, భవిష్యత్తు అవకాశాలనుఅందిపుచ్చుకోవడమే మన ముందున్న కర్తవ్యమని అర్థమవుతోంది. గ్రామ్యశీఅవూవ ఖూ× 123ళుఎ ద్వారా ఫీచర్ ఫోన్‌లలోకి ఖూ×నితీసుకురావడం వల్ల, డిజిటల్ పేమెంట్ల ప్రయోజనాలుస్మార్ట్‌ఫోన్‌లకే పరిమితం కాకుండా దేశంలోని నలుమూలలకుచేరుతాయి. మా దృష్టిలో, భారతదేశం కోసం ప్రోడక్ట్‌లనురూపొందించడం అంటే ఇదే - ప్రజలందర్నీ ఆర్థిక వ్యవస్థలోకితీసుకురావాలనే లక్ష్యంతో ప్రపంచవ్యాప్తంగా కొనసాగుతున్న ఈ మార్పులో భాగంగా, డిజిటల్ ఆర్థిక వ్యవస్థలోకి మరో 30 కోట్ల మందియూజర్లను తీసుకురావడమే మన ముందున్న లక్ష్యం" అనిఅన్నారు.

స్మార్ట్‌ఫోన్ల వినియోగం, నమ్మదగిన ఇంటర్నెట్ కనెక్షన్ నిలకడగాలేని గ్రామీణ, చిన్న పట్టణాలతో నిండిన భారతదేశంలోని చిట్టచివరివ్యక్తికి కూడా సర్వీస్‌లు అందించాలనే లక్ష్యం ఈ పరిష్కారంతోనేరుగా సాధ్యమవుతుంది -- యూజర్‌ల వద్ద ఏ డివైస్ ఉన్నా కూడా, ప్రతి భారతీయునికీ డిజిటల్ పేమెంట్లు అందుబాటులో ఉండేలాచేయాలనే ఫోన్‌పే దీర్ఘకాలిక నిబద్ధతను ఇది మరింత బలోపేతంచేస్తుంది.

యూజర్‌లు తమ డివైస్‌లలోగ్రామ్యశీఅవూవ ఖూ× 123ళుఎలో రిజిస్టర్చేసుకుని, ఉపయోగించే విధానాన్ని ఇక్కడ చూడండి:

స్మార్ట్‌ఫోన్ లేదా ఇంటర్నెట్ లేకుండా ఫీచర్ ఫోన్‌లోగ్రామ్యశీఅవూవ ఖూ× 123ళుఎ కోసం రిజిస్టర్ చేసుకోవడం చాలా సులభమైన ప్రక్రియ:

? మీ ఫీచర్ ఫోన్‌లో ముందుగానే ఇన్‌స్టాల్ అయి ఉన్న ఫోన్‌పేయాప్‌ను ఓపెన్ చేయండి.

? ఆటోమేటెడ్ డివైస్ రిజిస్ట్రేషన్‌ను పూర్తి చేయడానికి నియమఉ నిబంధనలను చదివి, ఆమోదించండి.

? ఆప్షన్ల జాబితా నుండి మీ బ్యాంక్‌ను ఎంచుకోండి.

? మీ డెబిట్ కార్డ్ నంబర్‌లోని చివరి 6 అంకెలు, దాని గడువుతేదీని ఎంటర్ చేయండి.

? మీ ఖూ× పిన్‌ను సెట్ చేయండి. ఇప్పుడు మీ ఖూ× ఐడి యాక్టివ్‌అవుతుంది, ఇకపై మీరు గ్రామ్యశీఅవూవ ఖూ× 123ళుఎతో పేమెంట్లనువెంటనే ప్రారంభించవచ్చు.

ఫోన్‌పే యాప్‌లో పేమెంట్లు చేసే విధానం:

దశ 1: యూజర్లు తమ ఫీచర్ ఫోన్‌లో ఫోన్‌పే అప్లికేషన్‌ను ఓపెన్చేసి, చెల్లించడానికి అందుబాటులో ఉన్న పలు మార్గాలనుచూడొచ్చు- అంటే స్కాన్ చేసి ఉ చెల్లించండి/ కాంటాక్ట్ బుక్/ మొబైల్నంబర్ లేదా ఖూ×కి చెల్లించండి వంటివి చూడొచ్చు.

హెయిర్ రిస్టోరేషన్'లో పెరిగేది కేవలం జుట్టు మాత్రమే కాదు, ఆత్మవిశ్వాసం కూడా..

- యుజెనిక్స్ హెయిర్ సైన్సెస్ వ్యవస్థాపకులు డాక్టర్ ప్రదీప్ సేథీ, డాక్టర్ ఆరికా బన్సల్

వైజాగ్ , 2026: 'హెయిర్ రిస్టోరేషన్'లో పెరిగేది కేవలం జుట్టు మాత్రమే కాదని, ఆత్మవిశ్వాసం కూడా అని యుజెనిక్స్ హెయిర్ సైన్సెస్ వ్యవస్థాపకులు డాక్టర్ ప్రదీప్ సేథీ, డాక్టర్ ఆరికా బన్సల్ తెలిపారు. 'యుజెనిక్స్ హెయిర్ సైన్సెస్' హెయిర్ ట్రాన్స్‌ప్లాంట్ రంగానికి కొత్త అర్థం చెప్తుందన్నారు. గత 15 ఏళ్లలో 20 వేలకు పైగా విజయవంతమైన చికిత్సలతో ఎంతో మందికి సహజసిద్ధమైన రూపాన్ని, ఆత్మవిశ్వాసాన్ని అందించామన్నారు. ఒకప్పుడు ఫొటోలు దిగడానికి వెనుకాడిన వ్యక్తులు ఇప్పుడు ఇష్టంగా ఫొటోలు దిగుతున్నారన్నారు. ఒక సమావేశానికి వెళ్లే ముందు పదే పదే అద్దంలో చూసుకునే ఒక ఉద్యోగి, ఇకపై తన జుట్టు గురించి ఆలోచించకుండానే ధైర్యంగా గదిలోకి అడుగుపెడతారన్నారు. పల్చబడిన జుట్టును దాచడానికి ఏళ్ల తరబడి శ్రమించిన వారు ఇక దాని గురించి ఆందోళన చెందడం మానేస్తారన్నారు. 'ఏం మారింది?' అని అడగరని, 'కేవలం చాలా కొత్తగా, మరింత బాగున్నావు' అని మాత్రమే అడుగుతారన్నారు. ఆధునిక హెయిర్ రిస్టోరేషన్ అందుకోగల అతిపెద్ద ప్రశంస బహుశా ఇదే కావచ్చన్నారు. దశాబ్దాలుగా ఈ విభాగం 'బిఫోర్-ఆఫ్టర్' ఫొటోలకే పరిమితమైందన్నారు. కానీ నేటి అవగాహన ఉన్న తరం మరో ప్రశ్న వేస్తుందన్నారు. ఈ పరిణామ క్రమంలో అత్యంత కీలకమైనది 'ఫాలిక్యులర్ గ్రాఫ్ట్' అన్నారు. ఇది ఒక సున్నితమైన జీవ కణం అన్నారు.

ప్రతి గ్రాఫ్ట్ విలువైనదే అయినప్పుడు, దాని జీవశక్తిని కాపాడటమే ఈ ప్రక్రియలో అత్యంత





కీలకమన్నారు. అయితే, గ్రాఫ్ట్‌ను సంరక్షించడం అనేది ఒక భాగం మాత్రమేనన్నారు. దానిని ఎక్కడ, ఎలా అమర్చాలో తెలుసుకోవడం రెండో భాగం అన్నారు. సహజసిద్ధమైన హెయిర్‌లైన్ అనేది ఎప్పుడూ స్ట్రెయిట్ లైన్ ఉండదన్నారు. అందులోని సూక్ష్మమైన అసమానతలు, సాంద్రత, జుట్టు పెరిగే దిశ వంటివి నుదురు, కణతలు, ముఖ కవళికలు, వయస్సు, జుట్టు స్వభావం, భవిష్యత్తులో జుట్టు రాలే సరళికి అనుగుణంగా సరిపోవాలన్నారు. ఇక్కడే హెయిర్ రిస్టోరేషన్ ఒక అద్భుతమైన కళగా మారుతుందన్నారు.

హెయిర్‌లైన్ మరీ కిందకు ఉన్నా, మితిమీరిన సాంద్రతతో ఉన్నా లేదా మరీ సమాంతరంగా ఉన్నా సాంకేతికంగా విజయవంతమైన ఫలితం కూడా కృత్రిమంగా కనిపించే ప్రమాదం ఉందన్నారు.

అందుకే ఆరోగ్యకరమైన వృద్ధాప్యం, స్వీయ-పెట్టుబడి గురించి చర్చల్లో హెయిర్ రిస్టోరేషన్ ఇప్పుడు ప్రముఖ స్థానం సంపాదిస్తుందన్నారు. ఎక్కువ కాలం చురుగ్గా, ఆత్మవిశ్వాసంతో ఉండటానికి ప్రజలు ఫిట్‌నెస్, సరైన పోషకాహారం, ముందస్తు ఆరోగ్య సంరక్షణపై దృష్టి పెడుతున్నారన్నారు. వినూత్న ఆవిష్కరణలకు చిరునామాగా నిలిచే నగరంలో, తన సైన్స్-ఆధారిత, పేషెంట్-కేంద్రీకృత విధానాన్ని అందించడానికి యుజెనిక్స్ త్వరలో సరికొత్త కేంద్రాన్ని ప్రారంభించబోతుందన్నారు. భవిష్యత్తు మరిన్ని సరికొత్త సాంకేతికతలను, అత్యున్నత కచ్చితత్వాన్ని తీసుకురావచ్చన్నారు. కానీ సాంకేతికత ఒక్కటే సహజత్వాన్ని సృష్టించలేదన్నారు. సైన్స్ గ్రాఫ్ట్‌ను సంరక్షిస్తుందన్నారు.

యాక్సిస్ మ్యాక్స్ లైఫ్ ఇన్సూరెన్స్ లిమిటెడ్ క్లెయిమ్‌లే విశ్వాసానికి కొలమానం

డా. పోరస్ పెషోటన్
ప్రధాన బీమా పూచీకర్త
యాక్సిస్ మ్యాక్స్ లైఫ్ ఇన్సూరెన్స్ లిమిటెడ్

క్లెయిమ్‌లే విశ్వాసానికి కొలమానం

బీమా అనేది ఈరోజు చేసుకునే ఒక వాగ్దానం. అయితే ఆ వాగ్దానం అవసరం ఎన్నో సంవత్సరాల తర్వాత రావచ్చు. కానీ ఆ వాగ్దానం నిజంగా పరీక్షించబడే ఒకే ఒక్క సందర్భం ఉంది --- క్లెయిమ్ వచ్చినప్పుడు. అందుకే క్లెయిమ్‌ల పరిష్కారాన్ని కేవలం సంస్థ పనితీరుకు సంబంధించిన ఒక గణాంకంగా చూడకూడదు. జీవిత బీమా సంస్థపై వినియోగదారులకు ఉన్న విశ్వాసానికి అది అసలైన కొలమానం. అంతేకాకుండా, బీమా సంస్థ తన ప్రాథమిక లక్ష్యాన్ని ఎంతవరకు నెరవేరుస్తుందో తెలియజేసే అత్యంత స్పష్టమైన ప్రమాణం కూడా అదే.

జీవిత బీమా పాలసీ ఆకర్షణీయమైన ప్రయోజనాలు, పోటీ ధరలు, సులభమైన డిజిటల్ సేవలను అందించవచ్చు. కానీ ఒక కుటుంబం తనకు ఆర్థికంగా అండగా నిలిచే వ్యక్తిని కోల్పోయినప్పుడు, ఒక్క ప్రశ్న మాత్రమే ముఖ్యమవుతుంది -- -- బీమా సంస్థ తాను ఇచ్చిన వాగ్దానానికి కట్టుబడి ఉంటుందా?

భారతదేశంలో బీమా మార్కెట్ విస్తరిస్తున్న కొద్దీ ఈ ప్రశ్న ప్రాధాన్యత మరింత పెరుగుతోంది. 2024-25 ఆర్థిక సంవత్సరంలో జీవిత బీమా రంగం రూ.8.86 లక్షల కోట్ల ప్రీమియం వసూలు చేసింది. అంతకుముందు సంవత్సరంతో పోలిస్తే ఇది 6.73 శాతం వృద్ధి. అయితే దేశ స్థూల దేశీయోత్పత్తిలో జీవిత బీమా విస్తరణ 2.7 శాతానికి తగ్గింది.

ఈ వ్యత్యాసం మనకు ఒక ముఖ్యమైన విషయాన్ని తెలియజేస్తోంది. ప్రీమియం వసూళ్లు పెరగడం వల్లనే ప్రజలకు విస్తృతమైన బీమా రక్షణ అందుతున్నట్లు భావించలేం. వినియోగదారులు తాము కొనుగోలు చేస్తున్న బీమా ఉత్పత్తిపై మాత్రమే కాకుండా, దానికి వెనుక నిలిచే సంస్థపై కూడా నమ్మకం కలిగి ఉండాలి.

ఆ నమ్మకానికి అత్యంత బలమైన రుజువును క్లెయిమ్‌లు అందిస్తాయి.

సరళంగా చెప్పాలంటే, ఒక సంవత్సరంలో బీమా సంస్థ చెల్లించిన క్లెయిమ్‌ల శాతం క్లెయిమ్‌ల చెల్లింపు నిష్పత్తి. అయితే ప్రతి శాతం వెనుక ఒక మానవ కథ ఉంటుంది. ఒక చిన్నారి విద్య నిరంతరంగా కొనసాగడం కావచ్చు, గృహ రుణం కుటుంబానికి భారంగా మారకుండా ఉండటం కావచ్చు, లేదా వృద్ధ తల్లిదండ్రులు ఆర్థికంగా భద్రంగా ఉండటం కావచ్చు. అన్నింటికంటే ముఖ్యంగా, ఆకస్మిక ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కోకుండా కుటుంబ సభ్యులు తమ ఆత్మీయుడిని కోల్పోయిన బాధను అధిగమించేందుకు కొంత వెసులుబాటు కల్పించడమే బీమా చెల్లింపుల అసలైన ప్రయోజనం.

వినియోగదారుల దృష్టిలో అధిక క్లెయిమ్‌ల చెల్లింపు నిష్పత్తి ఒక ముఖ్యమైన సూచిక. అయితే ఒక్క సంవత్సరం పనితీరు కంటే స్థిరమైన పనితీరు మరింత ముఖ్యం. వినియోగదారులు బీమా సంస్థ గత అనేక సంవత్సరాల రికార్డును పరిశీలించాలి. అదే సమయంలో చెల్లించిన క్లెయిమ్‌ల సంఖ్య, వాటి విలువ, పరిష్కార వేగం, ప్రక్రియ ఎంత సులభంగా ఉందో, కుటుంబానికి అందించిన సహాయం నాణ్యత వంటి అంశాలను కూడా పరిగణనలోకి తీసుకోవాలి.

యాక్సిస్ మ్యాక్స్ లైఫ్‌లో మా వ్యక్తిగత మరణ క్లెయిమ్‌ల చెల్లింపు నిష్పత్తి వరుసగా ఐదు సంవత్సరాలుగా 99 శాతానికి పైగా ఉంది. 2021-22 ఆర్థిక సంవత్సరంలో 99.34 శాతంగా ఉన్న ఈ నిష్పత్తి 2025-26 ఆర్థిక సంవత్సరంలో 99.8 శాతానికి క్రమంగా మెరుగుపడింది. ఇది బీమా రంగంలో అత్యుత్తమ క్లెయిమ్‌ల చెల్లింపు నిష్పత్తుల్లో ఒకటి. 2025-26 ఆర్థిక సంవత్సరంలోనే రూ.1,641 కోట్ల విలువైన 20,529 వ్యక్తిగత మరణ క్లెయిమ్‌లను మేము పరిష్కరించాము.

అయితే ఇక్కడ ప్రధాన విషయం కేవలం ఆ సంఖ్య కాదు. ఆ సంఖ్య సూచించే విషయం మరింత ముఖ్యమైనది --- ఇచ్చిన వాగ్దానాలను నిలబెట్టుకునే సంస్థాగత సంస్కృతి.

క్లెయిమ్‌లు ఒక బీమా సంస్థ మొత్తం సంస్థాగత సామర్థ్యాన్ని కూడా ప్రతిబింబిస్తాయి. మంచి క్లెయిమ్ అనుభవం బాధ్యతాయుతమైన బీమా పూచీకత్తుతో ప్రారంభమవుతుంది. ఇందుకు ఖచ్చితమైన రికార్డులు, బలమైన సాంకేతిక వ్యవస్థలు, స్పష్టమైన సమాచార ప్రసారం, మోసాలను అరికట్టే పటిష్టమైన నియంత్రణలు, శిక్షణ పొందిన సిబ్బంది అవసరం. అన్నింటికంటే ముఖ్యంగా, ఒక కుటుంబం అత్యంత బలహీనమైన పరిస్థితిని ఎదుర్కొంటున్న సమయంలో మానవీయ దృక్పథంతో వ్యవహరించడం అవసరం.

అందుకే జీవిత బీమా సంస్థ సామర్థ్యాన్ని అంచనా వేసే విధానంలో క్లెయిమ్‌లకు అత్యంత కీలకమైన స్థానం ఉండాలి. ఒక బీమా సంస్థ ఎంత సమర్థవంతంగా వినియోగదారులను సంపాదించుకుంటుందో అమ్మకాలు తెలియజేస్తాయి. దాని వ్యాపార పరిమాణాన్ని ప్రీమియం వసూళ్లు సూచిస్తాయి. వినియోగదారులు తమ పాలసీలకు ఎంతకాలం కొనసాగుతున్న విలువ ఇస్తున్నారో పాలసీల కొనసాగింపు తెలియజేస్తుంది. అయితే, అత్యంత అవసరమైన సమయంలో బీమా సంస్థ తన వాగ్దానాన్ని ఎంతవరకు నిలబెట్టుకుందో క్లెయిమ్‌లు తెలియజేస్తాయి.

ప్రకటనలు మాత్రమే సాధించలేని విధంగా క్లెయిమ్‌లు ఒక బీమా సంస్థపై ప్రజల్లో బలమైన గుర్తింపును కూడా ఏర్పరుస్తాయి. కష్టకాలంలో తమకు అండగా నిలిచిన బీమా సంస్థను కుటుంబాలు గుర్తుంచుకుంటాయి. ఆ అనుభవాన్ని బంధువులు, స్నేహితులు, సహచరులతో పంచుకుంటాయి. వ్యక్తిగత సిఫారసులు ఆర్థిక నిర్ణయాలను ప్రభావితం చేసే మార్కెట్‌లో, సక్రమంగా పరిష్కరించబడిన ప్రతి క్లెయిమ్ ఒక శక్తివంతమైన, విశ్వసనీయమైన సంస్థాగత కథనంగా మారుతుంది.

మొత్తం మీద, మాటలతో మాత్రమే విశ్వాసాన్ని సృష్టించలేం. చర్యల ద్వారానే దాన్ని సంపాదించుకోవాలి --- ఒక్క కుటుంబం, ఒక్క క్లెయిమ్ చొప్పున.

అందువల్ల క్లెయిమ్‌లు కేవలం ఆర్థిక లావాదేవీలు కావు. బీమా యొక్క అసలైన అర్థం ఆవిష్కృతమయ్యే క్షణం అవి. ఇచ్చిన వాగ్దానం వాస్తవ రూపం దాల్చే సందర్భం అవి. విశ్వాసం స్పష్టంగా అనుభూతి చెందే క్షణం కూడా అదే.

ఆశా వర్కర్ల సమస్యలను అసెంబ్లీలో చర్చించి తక్షణమే పరిష్కరించాలి: ఖుూూ జిల్లా అధ్యక్షులు అంతటి కాశన్న డిమాండ్

నాగర్ కర్నూల్ జిల్లా: ప్రతినిధి : రాష్ట్రవ్యాప్తంగా ప్రజారోగ్య పరిరక్షణలో కీలక పాత్ర పోషిస్తున్న ఆశా (థూూూ) వర్కర్ల న్యాయమైన సమస్యలను రాబోయే సెప్టెంబర్ 7 అసెంబ్లీ సమావేశాల్లో చర్చించి తక్షణమే పరిష్కరించాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (ఖుూూ) జిల్లా అధ్యక్షులు అంతటి కాశన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

?తాడూరు మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయం ముందు సిఐటియు (జ×ఖ) ఆధ్వర్యంలో ఆశా వర్కర్స్ యూనియన్ తాడూరు మండల కమిటీ నిర్వహించిన నిరసన ధర్నా కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అనంతరం సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని జూనియర్ అసిస్టెంట్ అంతటి ప్రీతమ్ గారికి అందజేశారు.

?ఈ సందర్భంగా అంతటి కాశన్న మాట్లాడుతూ... రాత్రింబవళ్ళు కష్టపడుతూ గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో మెరుగైన వైద్య సేవలు అందిస్తున్న ఆశా వర్కర్ల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి వహించడం తగదని మండిపడ్డారు. ఆశా వర్కర్లకు సంబంధించిన క్రింది ప్రధాన డిమాండ్లను వెంటనే నెరవేర్చాలని ఆయన డిమాండ్ చేశారు:

?ఫిక్స్డ్ వేతనం: ఆశా వర్కర్లకు నెలకు రూ.18,000/- ల ఫిక్స్డ్ వేతనం నిర్ణయం చేసి, ప్రతి నెలా క్రమం తప్పకుండా చెల్లించాలి.

?గ్రా=జ అరియర్స్: 2021 జూలై నుండి డిసెంబర్ వరకు పెండింగ్‌లో ఉన్న 6 నెలల గ్రా=జ అరియర్స్ వెంటనే విడుదల చేయాలి.

?పెండింగ్ బిల్లులు: లెప్రసి సర్వే, పల్స్ పోలియో, ఎలక్షన్ డ్యూటీ తదితర పెండింగ్ బిల్లులను తక్షణమే చెల్లించాలి.

?అదనపు భారాలు వద్దూ: చీజణ ఆన్‌లైన్ పనులు ఆశాలతో బలవంతంగా చేయించకూడదు మరియు సుట్టం డబ్బాలు/సామగ్రి మోయించకూడదు.

?అసాధ్యమైన టార్గెట్స్ రద్దు: ఖూచీజ, గ్రాచీజ తదితర అసాధ్యమైన టార్గెట్స్ విధానాన్ని తక్షణమే రద్దు చేయాలి.

?సెలవుల హక్కు: ఆదివారాలు, పండుగ రోజుల్లో సెలవులు ఇవ్వాలి. సంవత్సరానికి 20 క్యాజువల్ సెలవులు (జూం) మరియు 6 నెలల వేతనంతో కూడిన మెడికల్/మాతాపితృత్వ సెలవులు (మీఖ్‌వతీ-అఱ్ఎ గ్రామజవం) మంజూరు చేయాలి.

?సామాజిక భద్రత: ఆశా వర్కర్లకు రూ.50 లక్షల ప్రమాద ఇన్సూరెన్స్, రూ.50 వేల బట్టి ఖర్చులు మరియు ఉద్యోగ విరమణ (రిటైర్మెంట్) బెనిఫిట్స్ కల్పించాలి.

ఒకే ఒక్కడు స్టైల్ లో విజయ్



చెన్నై, సెప్టెంబర్ 1, తమిళనాడు ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి విజయ్ అనుసరిస్తున్న తీరు సాంప్రదాయ రాజకీయాలకు పూర్తి భిన్నంగా ఉంది. ముఖ్యమంత్రి పీఠాన్ని అధికారాన్ని చెలాయించే వేదికగా కాకుండా, ప్రజలు ఇచ్చిన బాధ్యతగా భావిస్తూ ఆయన అడుగులు వేస్తున్నారు. అర్ధరాత్రి వేళల్లో సెంట్రల్ జైలులో తనిఖీలు చేయడం, ప్రభుత్వ ఆసుపత్రులు, విద్యార్థుల హాస్టళ్లకు అకస్మాత్తుగా వెళ్లి నిరాడంబరంగా సామాన్యులలో ఒకడిగా కలిసిపోవడం వంటి చర్యలు నాటి ఒకే ఒక్కడు సినిమా ఘట్టాలను తలపిస్తున్నాయి.ఈ వైఖరి వెనుక అత్యంత ఆసక్తికరమైన అంశం ఏమిటంటే.. తాను ఒక వీఐపీనో లేదా పాలకుడినో అని అనుకోకుండా, ప్రజల మధ్య ఉండే సిటిజన్ విజయ్ అనే ముద్రను బలంగా తీసుకెళ్లడం. అధికారుల ఆర్భాటాలు లేకుండా, స్వయంగా క్షేత్రస్థాయి పరిశీలన చేయడం ద్వారా వికేంద్రీకృత వ్యవస్థల్లో లోపాలను నేరుగా ఎత్తిచూపుతున్నారు. చెన్నై కార్పొరేషన్‌లో అవినీతికి పాల్పడిన అధికారులపై వెంటనే చర్యలు తీసుకోవడం, లంచాల నిరోధానికి వాట్సాప్ విజిలెన్స్ నంబర్లను ప్రారంభించడం వంటి నంన్కరణలు ప్రజాదరణను మరింత పెంచాయి.అయితే, ఈ సర్‌ప్రైజ్ విజిట్ నమూనా సుదీర్ఘ రాజకీయాల్లో ఎంతకాలం నిలబడుతుందనేదే అసలైన ప్రశ్న. రాజకీయ విశ్లేషకుల ప్రకారం, ఒక సీఎంగా ఆకస్మిక తనిఖీలు నిర్వహించడం అనేది పరిపాలనలో తాత్కాలిక భయాన్ని, అధికారుల్లో తక్షణ స్పందనను తెస్తుందే తప్ప, శాశ్వతమైన పాలనా సంస్కరణలకు సరిపోదు. సచివాలయ వేదికగా విధాన నిర్ణయాలు , రాష్ట్ర ఆర్థిక లోటును అధిగమించడం, సుదీర్ఘకాల నిరుద్యోగ నివారణ చర్యలు చేపట్టడం పైనే ప్రభుత్వం సాధించే అసలైన విజయం ఆధారపడి ఉంటుంది.ఒక్క మాటలో చెప్పాలంటే.. ప్రారంభంలో లభించే ఈ మాస్ క్రేజ్, ప్రజల్లోకి చొచ్చుకుపోయే శైలి విజయ్ రాజకీయ ప్రయాణానికి బలమైన ఆరంభాన్ని ఇచ్చాయి. కానీ రోజులు గడుస్తున్న కొద్దీ ఈ వన్ మ్యాన్ ఆర్మీ షో నుంచి క్రమబద్ధమైన పాలనా వ్యవస్థను నిర్మించగలిగితేనే.. ప్రజలు ఆయనపై ఉంచిన నమ్మకం నిలబడుతుంది. సినిమా స్టైల్ ఆకర్షణలను దాటి, దీర్ఘకాలిక ఫలితాలను సాధించడమే ప్రస్తుతం విజయ్ ముందున్న అసలైన సవాలు.

కొత్త ఫీచర్లతో ఉగ్రవాదులు...

శ్రీనగర్, సెప్టెంబర్ 1, (న్యూస్ వల్స్)వాట్సప్ ఉపయోగిస్తే దొరికిపోతున్నారు. ఫేస్బుక్ వాడితే తప్పించుకోలేకపోతున్నారు. ఇన్స్టాగ్రామ్ ఉపయోగిస్తే సరెండర్ అవుతున్నారు. కొద్దిరోజులుగా సరిహద్దుల్లో భారత భద్రత దళాలు ముప్పేట దాడి చేస్తున్న నేపథ్యంలో ఉగ్రవాదులకు ఊపిరి ఆడని పరిస్థితి నెలకొంది.ఇలాగైతే తమ కార్యకలాపాలు ఆగిపోతాయని.. సరిహద్దుల్లో రక్తపాతం నిలిచిపోతుందని.. తమ ఉనికికే ప్రశ్నార్థకం ఏర్పడుతుందని ఉగ్రవాదులు భావిస్తున్నారు. ఈ క్రమంలో ఉగ్రవాదులకు అండగా నిలవడానికి పాకిస్తాన్ సరికొత్త ఎత్తులకు పాల్పడుతోంది. భారత భద్రత దళాలు కూడా ఊహించని విధంగా సరికొత్త పన్నాగానికి తెర లేపింది. జాతీయ మీడియాలో వస్తున్న వార్తల ప్రకారం భారత సంస్థల నిఘా నుంచి తప్పించుకోవడానికి ఉగ్రవాదులు సరికొత్త ప్రణాళికలు రూపొందిస్తున్నారు. ఇందులో భాగంగా టెర్రరిస్టులు.. వారి హేండర్లు అత్యంత సీక్రెట్ గా సంభాషించుకుంటున్నారు. సూచనలు.. ఆదేశాలు చేరడానికి దారుణమైన వెబ్సైట్లు.. ప్రత్యేకమైన ఎన్క్రిప్టెడ్ అప్లికేషన్లను ఉపయోగిస్తున్నారు.ఉగ్రవాదుల కార్యకలాపాలను తెలుసుకోవడానికి కొంతకాలంగా ఇండియన్ ఇంటెలిజెన్స్ డిపార్ట్మెంట్ సోషల్ మీడియా వేదికల మీద దృష్టి పెట్టింది. ఈ నేపథ్యంలో జమ్మూ కాశ్మీర్లో ఉగ్రవాదుల నియామకాల కోసం టెర్రరిస్ట్ గ్రూపులు.. పాకిస్తాన్ దేశానికి చెందిన ఐఎస్ఐ.. రహస్య మార్గాల ద్వారా తమ ప్రక్రియను కొనసాగిస్తున్నాయి. లైవ్ చాట్ ఫీచర్లతో కూడిన దారుణమైన వెబ్సైట్లు.. యూజర్ల గుర్తింపుర దాచిపెట్టే మెసేజ్ అప్లికేషన్లను ఉగ్రవాదులు వాడుతున్నట్టు తెలుస్తోంది. దీనిపై పాకిస్తాన్ ఉగ్రవాదులకు ప్రత్యేకంగా శిక్షణ ఇచ్చినట్టు కూడా సమాచారం. ఉగ్రవాదుల మధ్య కమ్యూనికేషన్ కోసం గతంలో వాట్సాప్, ఫేస్బుక్, మెసెంజర్, సిగ్నల్ వంటి సోషల్ మీడియా యాప్స్ ఉపయోగించేవారు. అయితే దీని మీద ఇండియన్ పోలీస్ డిపార్ట్మెంట్ గట్టిగా ఫోకస్ చేయడంతో ఉగ్రవాదులకు ఊపిరి సలపని పరిస్థితి నెలకొంది. ఈ నేపథ్యంలో ప్రాన్స్.. వియత్నాం ఆధారిత అప్లికేషన్లు.. చైనా మూలాలు ఉన్న అప్లికేషన్లను ఉగ్రవాదులు వాడుతున్నట్టు తెలుస్తోంది. అయితే వీటి పని పట్టేందుకు ఇండియన్ పోలీస్ డిపార్ట్మెంట్ రంగంలోకి దిగింది.కొంతకాలంగా ఉగ్రవాదులు సోషల్ మీడియా యాప్స్ ఉపయోగించడం లేదు కేవలం వారు రహస్య మార్గాలలో సంకేతాలు ఇచ్చుకుంటున్నారు. రకరకాల రూపాలలో సంభాషణలు సాగిస్తున్నారు. దీని వెనుక ఏదో కుట్ర దాగి ఉందని అర్థమవుతుంది. అయితే వారు తమ సంభాషణలు జరుపుకోవడానికి ఎటువంటి విధానాలు ఉపయోగిస్తున్నారో లోతుగా తవ్వితే వారు ఎన్క్రిప్టెడ్ అప్లికేషన్లు, ఇంకా దారుణమైన వెబ్సైట్లు వాడుతున్నట్టు తెలుస్తోంది. ఇందులో లైవ్ చాట్ చేసుకునే అవకాశం ఉండడంతో ఉగ్రవాదులు ఈ దారుణాలకు పాల్పడుతున్నట్టు తెలియ వచ్చింది. దీనిపై భారత భద్రత దళాలు లోతుగా దర్యాప్తు చేస్తున్నాయని" జాతీయ మీడియాలో వార్తలు వస్తున్నాయి.

తార్నాకలో ఉద్రిక్తత..

బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు అరెస్ట్

బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావును పోలీసులు మంగళవారం తార్నాకలోని ఆయన నివాసం వద్ద అరెస్టు చేశారు. సోమవారం నల్గొండలోని బీజేపీ కార్యాలయం వద్ద జరిగిన అల్లర్ల నేపథ్యంలో ఆయన నల్గొండకు బయలుదేరేందుకు సిద్ధమవగా పోలీసులు అడ్డుకున్నారు.ఈ క్రమంలో రామచంద్రరావును అరెస్టు చేసేందుకు పోలీసులు ప్రయత్నించడంతో అక్కడ కొంతసేపు ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. ఆయన అరెస్టును అడ్డుకునేందుకు బీజేపీ నాయకులు, కార్యకర్తలు ప్రయత్నించారు. దీంతో పోలీసులు, బీజేపీ నాయకుల మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. అనంతరం పోలీసులు రామచంద్రరావును అదుపులోకి తీసుకుని అక్కడి నుంచి తరలించారు.

ప్రైవేట్ రంగంలోకి డిఫెన్స్....

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 1, (న్యూస్ పల్స్) మనదేశంలో ప్రైవేట్ వ్యవస్థ అన్ని రంగాలకు విస్తరించింది. ఇంతవరకు ప్రైవేట్ రంగం తొంగి చూడని కొన్ని రంగాలు ఉన్నాయి. అందులో డిఫెన్స్ రంగం ముందువరుసలో ఉంటుంది. అయితే ఇప్పుడు ఇందులో కూడా ప్రైవేట్ ప్లేయర్స్ వచ్చేసారు.ఇండియన్ డిఫెన్స్ టెక్నాలజీని పూర్తిగా మార్చేయడానికి భారత ప్రభుత్వం ప్రవేట్ కంపెనీలతో ఒప్పందాలు కుదుర్చుకుంటున్నది. దీని మీద కొంతమంది విమర్శలు చేస్తున్నప్పటికీ కేంద్ర ప్రభుత్వం ఏమాత్రం వెనుకడుగు వేయడం లేదు. పైగా భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆత్మ నిర్భర్ భారత్ అంటూ సరికొత్త పథకాన్ని తీసుకొచ్చి.. దేశాన్ని విదేశీ దిగుమతుల మీద ఆధారపడడాన్ని తగ్గించారు. ప్రైవేట్ కంపెనీలకు డిఫెన్స్ రంగంలో అవకాశం కల్పించడం అనేక కారణాలు ఉన్నాయి. ప్రైవేట్ కంపెనీల వద్ద ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్.. డ్రోన్ టెక్నాలజీ వ్యవస్థ ఉంది. వాటిని ఇండియన్ డిఫెన్స్ రంగంలో వాడబోతున్నారు.. ప్రభుత్వ రంగ సంస్థలతో పోల్చి చూస్తే ప్రైవేట్ కంపెనీలు అత్యంత వేగంగా ఉత్పత్తులను తయారుచేస్తూ ఉంటాయి. అందువల్లే ఆ కంపెనీలకు ప్రభుత్వం రెడ్ కార్పెట్ పరిచింది. ఇక దేశీయంగా చూసుకుంటే రక్షణ పరిశ్రమలు ఏర్పాటు అవుతాయి. వేలాది మందికి ఉద్యోగాలు లభిస్తాయి. దేశంలో డిఫెన్స్ పరికరాలు తయారు చేయడం వల్ల రవాణా ఖర్చులు పూర్తిగా తగ్గుతాయి. విదేశీ కరెన్సీ భారం తగ్గుముఖం పడుతుంది. ప్రైవేట్ కంపెనీల వల్ల భారతదేశం గ్లోబల్ డిఫెన్స్ మ్యానుఫ్యాక్చరింగ్ హబ్ గా మారుతుంది. ఇతర దేశాలకు ఆయుధాలను ఎగుమతి చేసే ఆస్కారం లభిస్తుంది.. ఇక తాజా ఒప్పందల ద్వారా టాటా, రిలయన్స్, ఎల్ అండ్ టి, కళ్యాణి వంటి భారత ప్రైవేట్ కంపెనీలకు ఆర్డర్లు లభించబోతున్నాయి.రిలయన్స్.. టాటా.. ఎల్ అండ్ టి.. కళ్యాణి గ్రూప్ సంస్థలు ఇప్పటికే మిస్సైల్స్.. యుద్ధ విమానాలు.. సబ్ మెరైన్లు తయారు చేస్తున్నాయి.. భారతదేశం రక్షణ సాంకేతికతను ప్రైవేట్ కంపెనీలతో పంచుకోవడం వెనుక ప్రధాన కారణం కూడా ఒకటుంది. సైనిక దళాల ఆధునికీకరణ వేగవంతం చేయడం.. దేశీయ రక్షణ ఉత్పత్తిని గ్లోబల్ స్థాయికి తీసుకెళ్లడం.. ప్రభుత్వ పరిశోధన సంస్థ అయిన డిఆర్డిఓ డెవలప్ చేసిన టెక్నాలజీని ప్రైవేట్ సంస్థలకు బదిలీ చేస్తూ ఉంటుంది. దీనివల్ల వేగవంతమైన భారీ ఉత్పత్తి చోటు చేసుకుంటుంది. ప్రైవేట్ కంపెనీల వద్ద ఉన్న అత్యాధునిక ప్లాంట్లు.. మౌలిక సదుపాయాల ద్వారా ఆయుధాలను వేగంగా తయారు చేయవచ్చు. భారీగా ఉత్పత్తి చేయవచ్చు.. ప్రయోగశాలకే పరిమితమైన సాంకేతికతను ప్రైవేట్ రంగానికి ఇస్తే అవి త్వరగా ఇద్దరంగానికి అందుబాటులోకి వస్తాయి. ప్రభుత్వ రంగ సంస్థల మీద భారం తగ్గుతుంది.. హెచ్ ఏ ఎల్, బి ఈ ఎల్ వంటి ప్రభుత్వ రక్షణ సంస్థలపై ఉన్న అదనపు పని భారం తగ్గుతుంది. ప్రైవేట్ కంపెనీలను భాగస్వాములను చేస్తే ఉత్పత్తి మరింత పెరుగుతుంది. ప్రైవేట్ రంగంలో పోటీ ఉండడంవల్ల రక్షణ పరికరాల తయారీ ఖర్చు పూర్తిగా తగ్గుతుంది. రాడార్లు.. కమ్యూనికేషన్ సిస్టం వంటి వాటి తయారీ ద్వారా దేశ ఆర్థిక వ్యవస్థ కూడా బలోపేతం అవుతుంది.. అంతర్జాతీయ రక్షణ మార్కెట్లో భారతీయ ప్రైవేట్ కంపెనీలో భాగస్వాములు కావడానికి సాంకేతికత తోడ్పడుతూ ఉంటుంది. ఇప్పటికే డిఫెన్స్ పరికరాల తయారీ విషయంలో అమెరికా దూకుడుగా ముందుకు వెళ్తోంది. చైనా కూడా అదే స్థాయిలో ఉంది. ఇజ్రాయిల్.. ఫ్రాన్స్ వంటి దేశాలు కూడా ముందు వరుసలో ఉన్నాయి. వీటన్నిటికి చెక్ పెట్టి అగ్రస్థానంలో ఉండాలి అంటే భారత్ కచ్చితంగా ఈ మార్పులకు శ్రీకారం చుట్టాల్సిందే.

ఢిల్లీకి చేరిన నేతల పంచాయితీ

హైదరాబాద్ సెప్టెంబర్ 1, (న్యూస్ పల్స్)తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండున్నరేళ్లు పూర్తయ్యాయి. అధికార పార్టీలో అంతర్గత రాజకీయ సమీకరణాలు శరవేగంగా మారుతున్నాయి. అటు పరిపాలనలో దూకుడు పెంచడం, ఇటు పార్టీలో పెరుగుతున్న అసంతృప్తులు, వివాదాలకు చెక్ పెట్టే లక్ష్యంతో మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణ అంశం అత్యంత ప్రాధాన్యతను సంతరించుకుంది. మంత్రి కొండా సురేఖ వ్యవహారంలో టీపీసీసీ క్రమశిక్షణ కమిటీ ఇచ్చిన నివేదిక ఇప్పటికే ఏఐసీసీ గడప తొక్కింది. దీనికితోడు కేబినెట్ ప్రక్షాళనపై కీలక నిర్ణయాలు తీసుకునేందుకు కాంగ్రెస్ అధిష్ఠానం రంగం సిద్ధం చేసింది.ఈ క్రమంలోనే సెప్టెంబరు 3న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్‌గౌడ్‌లను ఢిల్లీకి రావాల్సిందిగా అధిష్ఠానం నుంచి పిలుపు వచ్చింది. విదేశీ పర్యటన ముగించుకుని సెప్టెంబరు 1న ఢిల్లీ చేరుకోనున్న ఏఐసీసీ సంస్థాగత వ్యవహారాల ఇన్‌చార్జి కేసీ వేణుగోపాల్.. పార్టీ అగ్రనేతలతో కలిసి ఈ అంశాలపై సమగ్రంగా చర్చించనున్నారు. కేవలం కొండా సురేఖ వ్యవహారానికే పరిమితం కాకుండా, మొత్తంగా ప్రభుత్వం-పార్టీ సమన్వయం, కేబినెట్ మార్పుచేర్పులపైనే ఈ భేటీ ప్రధానంగా సాగనుందన్న విశ్లేషణలు వినిపిస్తున్నాయి.కొండా సురేఖ కుమార్తె సుస్మిత చేసిన వ్యాఖ్యలపై సీఎం రేవంత్‌రెడ్డి తీవ్ర అసంతృప్తితో ఉన్నట్లు తెలుస్తోంది. "రాత్రింబవళ్లూ కష్టపడి పార్టీని అధికారంలోకి తీసుకొచ్చాం. గౌరవించి మంత్రి పదవులు ఇస్తే.. ఇంట్లో ఉండే పిల్లలతో ఇష్టం వచ్చినట్లు తిట్టిస్తారా? దేనికైనా హద్దు ఉంటుంది కదా!" అంటూ సీఎం తన సన్నిహితుల వద్ద ఆవేదన, ఆగ్రహం వ్యక్తం చేయడం పరిస్థితుల తీవ్రతకు అద్దం పడుతోంది. రాఖీ పండుగ మరుసటి రోజే సీఎం ఈ రీతిలో స్పందించడం పార్టీ వర్గాల్లో పెను ప్రకంపనలు సృష్టిస్తోంది. నిబంధనలు అతిక్రమిస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదన్న సంకేతాన్ని ఇచ్చేందుకు అధిష్ఠానం సైతం కఠిన నిర్ణయాల దిశగానే మొగ్గు చూపుతున్నట్లు సమాచారం.ఒకవేళ కొండా సురేఖను మంత్రివర్గం నుంచి తప్పిస్తే, ఆ స్థానాన్ని ఎవరితో భర్తీ చేయాలనే దానిపై ఇప్పటికే కసరత్తు ప్రారంభమైంది. పునర్వ్యవస్థీకరణలో భాగంగా టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్‌గౌడ్‌ను కేబినెట్‌లోకి తీసుకుంటారనే ప్రచారం బలంగా సాగుతోంది. అదే జరిగితే, పీసీసీ పగ్గాలను బీసీ లేదా ఎస్టీ వర్గానికి చెందిన నేతకు అప్పగించే దిశగా చర్చలు నడుస్తున్నాయి. అలాగే, పనితీరు సరిగా లేని మరో మంత్రిని కూడా తొలగించే అవకాశాలున్నాయని, పలువురు మంత్రుల శాఖల్లోనూ భారీ మార్పులు ఉంటాయని సమాచారం.శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి చేసిన తాజా వ్యాఖ్యలు ఈ పరిణామాలకు మరింత ఆజ్యం పోశాయి. "రెండున్నరేళ్లు పూర్తయిన తరుణంలో కేబినెట్‌లో మార్పులు, షిఫ్టింగ్‌లు సహజం. గ్రూపు తగాదాలు తగ్గించుకోవాలి, పార్టీ లైన్ దాటిన వారిపై వేటు వేయకపోతే నష్టం తప్పదు" అని ఆయన స్పష్టం చేశారు. సీఎం రేవంత్‌రెడ్డికి పూర్తి స్వేచ్ఛ ఇవ్వాలని, పాలనలో ఆటంకాలు సృష్టించవద్దని గుత్తా చెప్పడం ప్రభుత్వంలో నాయకత్వ బలాన్ని పెంచే దిశగా వ్యూహాత్మక సంకేతంగా కనిపిస్తోంది.మొత్తంగా చూస్తే.. సెప్టెంబరు 3న ఢిల్లీలో జరగబోయే కీలక భేటీ తెలంగాణ కాంగ్రెస్ రాజకీయ భవితవ్యాన్ని, ప్రభుత్వ రూపురేఖలను సమూలంగా మార్చే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయి. ఇది కేవలం క్రమశిక్షణా చర్యగా మిగులుతుందా లేక సమగ్ర కేబినెట్ ప్రక్షాళన దిశగా సాగుతుందా అన్నది వేచి చూడాలి.

మూడేళ్లైనా పీదవులు ఊసేది

హైదరాబాద్ సెప్టెంబర్ 1, (న్యూస్ పల్స్)తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి దాదాపు మూడేళ్లు కావస్తున్నా, ప్రభుత్వంలో భాగస్వామ్యం కోసం ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న ద్వితీయ శ్రేణి నేతలు, క్షేత్రస్థాయి కార్యకర్తలకు ఆశించిన ఫలితం దక్కడం లేదు. కార్పొరేషన్ ఛైర్మన్లు, మార్కెట్ కమిటీలు, గ్రంథాలయ సంస్థలు, దేవాలయ ట్రస్ట్ బోర్డులు, డీసీసీబీలు, పీఏసీఎస్ వంటి వందలాది నామినేటెడ్ పోస్టులు నేటికీ అరకొరగానే భర్తీ కావడం లేదా పెండింగ్‌లోనే పడి ఉండటం గులాబీ శ్రేణులను ఓడించి హస్తం జెండాను ఎగురవేసిన కేడర్‌ను తీవ్ర నిరాశకు గురిచేస్తోంది. అంతర్గత విభేదాలకు తోడు సొంత కేడర్‌ను నిర్లక్ష్యం చేయడం వల్ల కాంగ్రెస్‌లో నిరనన జ్వాలలు క్రమంగా రగులుతున్నాయి. గాంధీభవన్‌లో ఇన్‌ఛార్జ్ మంత్రులు, డీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్యేలతో తరచుగా సమావేశాలు నిర్వహిస్తున్న ప్పటికీ.. క్షేత్రస్థాయికి వచ్చేసరికి నిర్ణయాల అమలులో తీవ్ర ఆలస్యం జరుగుతోంది. టీపీసీసీ అధ్యక్షుడు బి. మహేష్ కుమార్ గౌడ్ 70% కంటే ఎక్కువ నామినేటెడ్ పోస్టులను పార్టీ కోసం కష్టపడిన పాత కార్యకర్తలకే కేటాయిస్తామని స్పష్టం చేస్తున్నప్ప టికీ, ఎమ్మెల్యేలు మరియు నియోజకవర్గ ఇన్‌ఛార్జుల నుంచి సిఫార్సుల జాబితాలు సకాలంలో రాకపోవడమే ఈ ఆలస్యానికి ప్రధాన కారణమని పార్టీ వర్గాల మాట. ప్రభుత్వం సాధించిన సంక్షేమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన కేడర్.. పదవుల విషయంలో అలసత్వంతో తీవ్ర నిరాశలో కూరుకుపోతున్నారు. నియోజక వర్గాల్లో ముఠా రాజకీ యాలు ఉన్నాయి. ఉన్నది ఒక్క పోస్టు, ఆశావహులు పదుల సంఖ్య లో ఉంటున్నారు. ఏ ఒక్కరి పేరు సిఫారసు చేసినా మిగిలిన వర్గాలు తమకు వ్యతిరేకంగా మారతాయనే భయంతో చాలామంది ఎమ్మెల్యేలు, ఇన్‌ఛార్జులు జాబితాలను పంపకుం డా వాయిదా వేస్తున్నారు. గడిచిన మూడేళ్లలో బీఆర్ఎస్, ఇతర పార్టీల నుంచి కాంగ్రెస్‌లోకి వచ్చిన చేరికల నేతలకు ప్రాధాన్యత ఇస్తున్నారని, వివక్షంలో ఉన్నప్పుడు కేసులు ఎదుర్కొని పోరాడిన పాత కాంగ్రెస్ కేడర్ తీవ్ర అన్యాయానికి గురవు తోందనే భావన బలంగా నాటుకుపో తోంది. జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రులు, స్థానిక సీనియర్ నేతలు, డీసీసీ అధ్యక్షుల మధ్య సమన్వయం లేకపోవడం వల్ల ఏకాభిప్రాయం కుదరడం లేదు. ఉమ్మడి జిల్లాల వారీగా ఇచ్చే పేర్లలో కూడా అధిష్ఠా నం వద్ద తీవ్ర పోటీ నెలకొంటోం ది.విపక్షాల్లో ఉన్నప్పుడు వీధిపోరా టాలు చేసి పార్టీని అధికారంలోకి తెచ్చిన కార్యకర్తలకు అధికారం దక్కిన మూడేళ్లకి కూడా గుర్తింపు లభించకపోవడం వల్ల గ్రామ, మండల స్థాయిలో కేడర్ పూర్తిగా సైలెంట్ అయిపోతోంది. పార్టీ సభ్యత్వ నమోదు, ప్రభుత్వ పథకాల ప్రచారం లేదా రాజకీయ ప్రత్యర్థుల పై ఎదురుదాడి చేయడంలో గతంలో ఉన్న ఉత్సాహం ఇప్పుడు కార్యకర్తల్లో కనిపించడం లేదు. ప్రభుత్వం సాధించిన విజయాల కంటే అంతర్గత పంచాయితీలే ఎక్కువగా వార్తల్లో నిలవడం పార్టీ ఇమేజ్‌ను కూడా మసకబారుస్తోంది. రేవంత్ రెడ్డి ప్రభుత్వం , టీపీసీసీ నాయక త్వం ఇకనైనా రాజకీయ భయాలను పక్కనబెట్టి నామినేటెడ్ పోస్టుల భర్తీని యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాల్సి ఉందని క్యాడర్ అంటున్నారు. ఎమ్మెల్యేల ఒత్తిళ్లకు తలొగ్గకుండా, కష్టపడ్డ నిజమైన కార్యకర్తలకు పదవులు కట్టబెడితే తప్ప కాంగ్రెస్ శ్రేణుల్లో పూర్వ వైభవం , రాజకీయ ఉత్సాహం తిరిగొచ్చే అవకాశం కనిపించడం లేదని చెబుతున్నారు.

కేంద్ర నిధులు ఖర్చు చేయలేని స్థితిలో ఎంపీలు

హైదరాబాద్ సెప్టెంబర్ 1, (న్యూస్ పల్స్) ప్రజలు ఓటు వేసి గెలిపించారు. బ్రహ్మాండమైన మెజారిటీ అందించారు. మా కోసం పని చేయండి అని విన్నవించారు. కానీ గెలిచిన ప్రజాప్రతినిధులు ఏం చేస్తున్నారు.. ప్రజలు పరోక్షంగా చెప్పిన మాటలను పక్కనపెట్టి.. తమకు కావలసిన పనులు చేసుకుంటున్నారు.తెలంగాణ రాష్ట్రంలో దాదాపు 23 మంది పార్లమెంట్, రాజ్యసభ ఎంపీలు ఉన్నారు. వీరికి గడిచిన రెండు సంవత్సరాల కాలంలో ఎంపీ లాడ్స్ కింద 394.8 కోట్లు నిధులు లభించాయి. వీటిని వివిధ పనుల కోసం ఉపయోగించాల్సిన ఎంపీలు.. వాటిని పక్కన పెట్టారు. ప్రజల కోసం పనికి వచ్చే పనులకు వారు ఖర్చు చేయలేకపోయారు. ఈ విషయం ఏం పవర్డ్ ఇండియన్ అనే సంస్థ నిర్వహించిన సర్వేలో బయటికి వచ్చింది.జాతీయ సగటు నిధుల వినియోగం ఏకంగా 33 శాతం ఉంటే తెలంగాణ రాష్ట్రంలో అతి కేవలం 23 శాతం మాత్రమే ఉంది. తెలంగాణ రాష్ట్రం నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న భారతీయ జనతా పార్టీ ఎంపీలలో కిషన్ రెడ్డి 3.23% నిధులు వినియోగించారు. బండి సంజయ్ 38%.. అరవింద్ 56%.. బలరాం నాయక్ 49 శాతం.. వద్దిరాజు 45%, రాజేందర్ 10.6%, అసదుద్దీన్ 7.6%, రేణుక చౌదరి 2.8%, పార్థసారథి 2.43% నిధులు మాత్రమే ఖర్చు చేశారు. ఆరుగురు ఎంపీలు కేవలం పది శాతం లోపు మాత్రమే నిధులు ఖర్చు చేయడం విశేషం.చాలామంది ఎంపీలు ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గాలలో అభివృద్ధి పనులు జరగడం లేదు. కొన్ని ప్రాంతాలు అయితే సరిగా రోడ్లు కూడా లేవు. వర్షాలు వస్తే రోడ్లమీద మురికినీరు ప్రవహిస్తూ ఉంటుంది.. ఎంపీ నిధులతో రోడ్లు నిర్మించవచ్చు. డ్రైనేజీ కాలువలు ఏర్పాటు చేయవచ్చు. పారిశుధ్యం మెరుగుపరచవచ్చు. ఇంకా అనేక రకాల పనులు చేయవచ్చు. కానీ ఇవేవీ చేయడం లేదు. ఎంపీలు నిధులను ఖర్చు చేయడం లేదు. దీంతో అభివృద్ధి అనేది ఆగిపోతుంది. ప్రజల సమస్యలు పరిష్కారం కాకపోవడంతో వారు ఇబ్బందులు పడుతున్నారు. కేంద్ర ప్రభుత్వం కరోనా సమయంలో ఎన్నడూ కూడా ఎంపీల నిధులలో కోత విధించలేదు. ఇప్పుడు దండిగా నిధులు విడుదల చేస్తోంది. అయినప్పటికీ ఎంపీలు వాటిని ఖర్చు చేయడంలో విఫలమవుతున్నారు. వాస్తవానికి ఈ నిధులతో ఇంకా అనేక రకాల అభివృద్ధి కార్యక్రమాలు చేయడానికి ఆస్కారం ఉంటుంది . కానీ మన ఎంపీలు ఆ విషయాన్ని పూర్తిగా విస్మరిస్తున్నారు. వచ్చిన నిధులను ఖర్చు చేయకుండా చోద్యం చూస్తున్నారు

అద్దెకు ఇళ్లు ఎలా...

హైదరాబాద్ సెప్టెంబర్ 1, (న్యూస్ పల్స్)భాగ్యనగరంలో సొంతింటి కల మాట దేవుడెరుగు, ఉన్న ఊరిలో నివాసముండటానికి ఇల్లు అద్దెకు దొరకడమే ఒక గగనసౌధంగా మారింది. గడిచిన ఏడాది కాలంలో హైదరాబాద్ మహానగర పరిధిలో అద్దెల మార్కెట్ ఊహించని రీతిలో పుంజుకుంది. ఐటీ , సాఫ్ట్‌వేర్ కంపెనీలు వర్క్ ఫ్రమ్ ఆఫీస్ నిబంధనలను పూర్తిస్థాయిలో అమలు చేయడమే కాకుండా, హైదరాబాద్‌కు కొత్త జీసీసీలు తరలి వస్తూండటంతో ఉద్యోగుల సంఖ్య పెరిగింది. ఇది అపార్ట్‌మెంట్లు, విల్లాలకు డిమాండ్‌ను విపరీతంగా పెంచేసి, అద్దెల రేట్లను ఆకాశానికి ఎత్తేసింది.గ్రేటర్ పరిధిలో ముఖ్యంగా హైటెక్ సిటీ, గచ్చిబౌలి, కొండాపూర్, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్, తెల్లాపూర్, నానక్‌రాంగూడ ప్రాంతాలలో అద్దెల భారం మరీ తీవ్రంగా ఉంది. గతంలో 25,000 నుంచి 30,000 మధ్య లభించే 2ఱఱఐ ఫ్లాట్లు ఇప్పుడు ఏకంగా 40,000 దాటేశాయి. అలాగే ప్రముఖ గేటెడ్ కమ్యూనిటీలలో 3ఱఱఐ ఫ్లాట్ల అద్దె నెలకు 60,000 నుంచి ప్రారంభమై లక్ష రూపాయల పైచిలుకు పలుకుతోంది. ఐటీ కారిడార్‌కి సమీపంలో ఉంటే ప్రయాణ సమయం తగ్గుతుందనే ఉద్దేశంతో ఉద్యోగులు ఎంత మొత్తమైనా వెచ్చించేందుకు సిద్ధపడుతుండటంతో యజమానులు సైతం అడ్డగోలుగా అద్దెలు పెంచేస్తున్నారు.ఈ అద్దెల సెగ కేవలం ప్రధాన ఐటీ కారిడార్‌కే పరిమితం కాకుండా, మెట్రో కనెక్టివిటీ ఉన్న మిగతా ప్రాంతాలకూ వేగంగా విస్తరించింది. మియాపూర్, కూకట్‌పల్లి, మణికొండ, మల్కాజిగిరి, ఉప్పల్, ఎల్‌బీ నగర్ ప్రాంతాల్లో కూడా అద్దెలు 15 నుంచి 25 శాతం వరకు పెరిగాయి. దీనికితోడు ఓనర్లు డిమాండ్ చేసే సెక్యూరిటీ డిపాజిట్లు కూడా సాధారణ మధ్యతరగతి జేబులకు చిల్లులు పొడుస్తున్నాయి. కొన్ని చోట్ల 6 నెలల నుండి 12 నెలల అద్దెను ముందస్తు డిపాజిట్‌గా అడగడం నివాసితులకు పెద్ద తలనొప్పిగా మారింది.ఈ ఆకాశాన్నంటిన అద్దెల భారాన్ని తట్టుకోలేక చాలామంది సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు, చిన్న ఉద్యోగులు ఫ్లాట్ షేరింగ్ లేకపోతే , శివార్లలోకి మారేందుకు మొగ్గు చూపుతున్నారు. కమ్యూట్ సమయం ఎక్కువైనా సరే, బడ్జెట్‌కు అందుబాటులో ఉండే శంషాబాద్, పటాన్‌చెరు, కొంపల్లి వంటి ఔటర్ రింగ్ రోడ్ పరిసర ప్రాంతాలలో ఇళ్లను అద్దెకు తీసుకుంటున్నారు. ప్రభుత్వం రీజనబుల్ ప్రైస్‌తో హౌసింగ్ సప్లైని పెంచడమో లేక అద్దెల నియంత్రణపై ఒక స్పష్టమైన విధానాన్ని తీసుకురావడమో చేయకపోతే, హైదరాబాద్ సాధారణ నివాసితులపై ఆర్థిక భారం మరింత పెరిగే అవకాశం ఉందని రియల్ ఎస్టేట్ విశ్లేషకులు భావిస్తున్నారు.

'సీపీఎస్‌ను రద్దు చేసి ఓపీఎస్‌ను అమలు చేయాలి'

నల్ల బ్యాడ్జీలతో పంచాయతీరాజ్ ఉద్యోగుల నిరసనప్రపంచ మ్యాపులు పరిశీలించడం



చుంచుపల్లి, సెప్టెంబర్ 01 : సీపీఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానం (ఓపీఎస్)ను పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ పంచాయతీరాజ్ నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో, ఎఇఇపిఎం పిలుపు మేరకు చుంచుపల్లి మండల పరిషత్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు పులికంటి వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఉద్యోగులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పులికంటి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఉద్యోగికి పెన్షన్ అనేది హక్కు తప్ప భిక్ష కాదని అన్నారు. ప్రభుత్వం ఉద్యోగులకు ఇచ్చిన హామీ మేరకు సీపీఎస్‌ను రద్దు చేసి ఓపీఎస్‌ను అమలు చేయాలని డిమాండ్ చేశారు. 2004 నుండి సీపీఎస్ అమలులో ఉండటంతో ఉద్యోగులు పదవీ విరమణ అనంతరం ఆర్థిక భద్రతపై ఆందోళన చెందుతున్నారని తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని అమలు చేసి సీపీఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని కోరారు. ఓపీఎస్ అమలు చేయడం ద్వారా ఉద్యోగులకు పదవీ విరమణ అనంతరం పెన్షన్ భద్రత కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం తక్షణమే నిర్ణయం తీసుకుని ఉద్యోగుల న్యాయమైన డిమాండ్‌ను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమానికి మండల పరిషత్ అభివృద్ధి అధికారి, జిల్లా పరిషత్ యూనిట్ మినిస్టీరియల్ స్టాఫ్ యూనియన్ కార్యదర్శి అంబికాదేవి, పంచాయతీ కార్యదర్శులు, ఉద్యోగులు తదితరులు హాజరయ్యారు.


సెప్టెంబర్ 5న జరగబోయే నిరసన రద్దు.. సుప్రీంకు చెప్పిన సీజేపీ నేత



న్యూఢిల్లీ: సెప్టెంబర్ 5వ తేదీన చేపట్టనున్న నిరసన ప్రదర్శనను రద్దు చేసినట్లు సీజేపీ నేత సొరవ్ దాస్ వెల్లడించారు. ఈ విషయాన్ని ఆయన సుప్రీంకోర్టుకు చెప్పారు. చీఫ్ జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని త్రిసభ్య ధర్మాసనం ముందు ఆయన తన స్టేట్‌మెంట్ చదివారు. జూలై నెలలో సీజేపీ నేతలకు ఇచ్చిన హామీలను అమలు చేసేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా పేర్కొనడం వల్ల ఆందోళన విరమిస్తున్నట్లు చెప్పారు. నీట్ యూజీతో పాటు ఇతర పరీక్షల్లో అక్రమాలు జరిగినట్లు సుమారు 36 రోజుల పాటు సీజేపీ కార్యకర్తలు దీక్ష చేవట్టిన విషయం తెలిసిందే.నిరసనకారులపై నమోదు అయిన కేసులను రద్దు చేసేందుకు మహారాష్ట్ర, బీహార్, వెస్ట్ బెంగాల్, అస్సాంతో పాటు కేంద్రం కూడా సిద్ధంగా ఉన్నట్లు మెహతా కోర్టుకు చెప్పారు. అయితే హేయమైన నేరాల్లో ఇప్పటికే పేర్లు ఉన్న వారిని మాత్రం వదిలేది లేదన్నారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 142 కింద సుప్రీంకోర్టు తన అసాధారణ అధికారాలను వాడుకుని నిరసనకారులపై కేసులను ఎత్తివేయాలని సొలిసిటర్ జనరల్ కోరారు.

సెక్షన్ 30 రైతు సదస్సు మీద ఏ బేసిస్ మీద పెడుతారు : ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్

డీజీపీ సీవీ ఆనంద్ ఒక సెంచరీ కొట్టినందుకు చాలా సంతోషం.. రేవంత్ రెడ్డి అక్రమ ఆదేశాలు అమలు చేయడంలో కూడా డీజీపీ డబుల్ సెంచరీ కొట్టేలాగా ఉన్నారని బీఆర్ఎస్ జనరల్ సెక్రటరీ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆరోపించారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ.. సెప్టెంబర్ 3వ తారీఖున బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మిర్యాలగూడలో రైతు సదస్సు పెట్టాలని నియోజకవర్గ ఇన్‌చార్జ్ నల్లమోతు భాస్కర్ రావు దరఖాస్తు చేస్తే వెంటనే డీఎస్పీ వెంటనే అనుమతి తిరస్కరించిన్నారు.ప్రపంచ మ్యాప్‌లు పరిశీలించడంమీరు గతంలో సరూర్ నగర్ స్టేడియంలో జరిగిన యువ



సంగ్రామ సదస్సులో ట్రాఫిక్‌గా అంతరాయం కలగకుండా చూసుకుంటాము అని చెప్పిన తర్వాత కూడా మేమే వాలంటీర్లను పెట్టుకుని ట్రాఫిక్‌ను మేమే మేనేజ్ చేసుకుంటామని చెప్పాం.. గత నెలలో బీఆర్ఎస్ యువ సంగ్రామ సదస్సు కోసం పర్మిషన్ నిరాకరిస్తే హైకోర్టుకి వెళ్లి అనుమతి తెచ్చుకున్నాం. అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల సమయంలో, పండగల ఊరేగింపు సమయంలో పెట్టాల్సిన సెక్షన్ 30 పోలీస్ యాక్ట్ పెడుతారు. అలాంటి సెక్షన్ 30 కేటీఆర్ రైతు సదస్సు మీద ఏ బేసిస్ మీద పెడుతారని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ప్రశ్నించారు.ఈ రాష్ట్రంలో డిసెంబర్ 7, 2023 నుండి అప్రకటిత కర్ఫ్యూ అమలు చేస్తున్నారు. మొన్న కూడా హరీశ్ రావు పాలిటెక్నిక్ విద్యార్థులతో మాట్లాడుతాను అంటే హౌస్ అరెస్ట్ చేశారని ఫైర్ అయ్యారు. మా నాయకులను పెళ్లికి, ఆసుపత్రికి, చివరికి చావుల దగ్గరికి కూడా పోనివడం లేదని మండిపడ్డారు.

బీఆర్ఎస్ అంటేనే ప్రశాంత్ రెడ్డి.. కవిత మధ్యలో వచ్చి మధ్యలో వెళ్లిపోయింది : వేముల ప్రశాంత్ రెడ్డి



నిజామాబాద్ : సీఆర్‌కు కష్టకాలంలో వెంట ఉన్నది ఎవరో ముందు కవిత తెలుసుకోవాలి. నీ వల్ల నీ తండ్రి కేసీఆర్ ఎంత మనోవేదనకు గురవుతున్నారో ఆలోచించావా కవిత? మిమ్మల్ని కలుపడానికే ప్రయత్నించానే తప్పా విడగొట్టడానికి కాదు అని మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి అన్నారు. తనపై మాజీ ఎమ్మెల్సీ కవిత చేసిన ఆరోపణలపై వేముల స్పందించారు. ఈ నందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నేను ఏం చేశానే ఉద్యమ నాయకుడు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు స్పష్టంగా తెలుసన్నారు. పార్టీ లైను దాటిన తర్వాతనే కవితపై చర్యలు తీసుకున్నామని పేర్కొన్నారు.నేను మా తండ్రి వేముల సురేందర్ రెడ్డి టీఆర్ఎస్ పార్టీకి వ్యవస్థాపక సభ్యులం . 2001 తెలంగాణ ఆవిర్భావా ని కన్న ముందే టీఆర్ఎస్ పార్టీలో ఉన్నాం. బీఆర్ఎస్ అంటేనే ప్రశాంత్ రెడ్డి, ప్రశాంత్ రెడ్డి అంటేనే బీఆర్ఎస్ పార్టీ. కవిత మధ్యలో వచ్చింద్రు మధ్యలో పోయిందన్నారు. కాంగ్రెస్ పార్టీతో నేను మంతనాలు చేశానని అంటున్న కవిత? ఇప్పుడు కష్ట కాలంలో కేసీఆర్ వెంట ఉన్నది నేనా కవితనా? అని సూటిగా ప్రశ్నించారు. అసెంబ్లీలో, అసెంబ్లీ బయట, జిల్లాలో రేవంత్ రెడ్డికి వ్యతిరేకంగా పోరాటం చేస్తున్నది ఎవరో అందరికి తెలుసన్నారు.తెలంగాణ టూరిజంలక్ష్మీనరసింహస్వామి సన్నిధానంలో ఉన్న నేను కాంగ్రెస్‌లోని ఎవరితో మంతనాలు చేయలేదని స్పష్టం చేశారు. కవిత కాంగ్రెస్ నాయకులతో రహస్యంగా మంతనాలు చేయలేదని చెప్పగలదా? అని నిలదీశారు. నిరాధారణమైన ఆరోపణలు ఎవరి లాభం కోసం చేస్తున్నావని మండిపడ్డారు. స్వలాభం కోసం వ్యక్తిగత ప్రతిష్టలు దెబ్బ తీసే విధంగా మాట్లాడడం కరెక్ట్ కాదని హితవు పలికారు. నాపై నిరాధారమైన ఆరోపణలు చేసే హక్కు కవితకు లేదని తెలిపారు. మొదటి నుంచి టీఆర్ఎస్ పార్టీకి వ్యవస్థాపక సభ్యులుగా ఉన్నా వాళ్లను కవిత టార్గెట్ చేస్తున్నారని ఆరోపించారు.కేసీఆర్‌కు దగ్గరగా ఉన్న వారిని కవిత టార్గెట్ చేస్తుంది. ప్రత్యక్షంగా మా నాయకత్వాన్ని బలహీనపరిచి పరోక్షంగా అధికార పార్టీకి కవిత న్యాయం చేస్తుందని విమర్శించారు. కవిత సభలో కన్నీళ్లు పెట్టుకోవడం రాజకీయంగా సింపతిని గేన్ చేయడానికి అని అర్థం అవుతుందని, అది ఆమె విజ్ఞతకు వదిలేస్తున్నామని పేర్కొన్నారు. కవిత చేసే ఈ పనుల వల్ల కేసీఆర్ ఎంత మనోవేదనకు గురవుతున్నారో బిడ్డగా ఆమె ఆలోచించ డం లేదు. తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన గొప్ప నాయకుడు కేసీఆర్ఆయన పైన కేటీఆర్ పైన విమర్శలు చేయగా లేనిది మాపై చేయడం పెద్ద ఆశ్చర్యాన్ని కలిగించలేదన్నారు. కానీ బాధగా అనిపించిందన్నారు. కవితను రెండుసార్లు ఎమ్మెల్సీగా చేయడంలో నా పాత్ర ఏందో కేసీఆర్‌కు బాగా తెలుసు. కవిత పై మొన్నటి వరకు కేసీఆర్ బిడ్డగా గౌరవం ఉండేది. నిన్నటి మాటలతో ఆ గౌరవాన్ని కవిత పోగొట్టుకుందన్నారు.

'ఆపరేషన్ సిందూర్'లో అదరగొట్టిన ఎస్-400కు మరో ఆర్డర్!

న్యూఢిల్లీ: 'ఆపరేషన్ సిందూర్'లో సమర్థవంతంగా పనిచేసిన రష్యన్ ఎస్-400 ట్రయంఫ్ క్షిపణి వ్యవస్థలకు భారత్ మరోసారి కొనుగోలు చేసే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. భారత వైమానిక దళం కోసం మరో ఐదు ఎస్-400 వ్యవస్థలను కొనుగోలు చేసేందుకు జారీచేసిన టెండర్‌కు రష్యా స్పందించినట్లు సమాచారం. ఈ మేరకు 5 కొత్త వ్యవస్థలను భారత్‌కు విక్రయించేందుకు రష్యా అంగీకరించినట్టు సంబంధిత వర్గాలు తెలిపాయి.భారత సైనిక వ్యవస్థలో 'సుదర్శన్'గా పిలుస్తున్న ఎస్-400.. గతేడాది ఆపరేషన్ సిందూర్‌లో అదరగొట్టింది. శత్రువుల వైపు నుంచి వచ్చిన ప్రమాదాలను విజయవంతంగా అడ్డుకోవడంలో ఈ వ్యవస్థ సమర్థవంతంగా పనిచేసిందని భారత రక్షణ వర్గాలు తెలిపాయి. ఎస్-400 పనితీరుకు సంబంధించి పశ్చిమ వైమానిక కమాండ్ అధిపతి ఎయిర్ మార్షల్ జితేంద్ర మిశ్రా గతంలో ఓ పోడ్‌కాస్ట్‌లో కీలక విషయాలు వెల్లడించారు. పాకిస్థాన్ వైమానిక దళానికి చెందిన నిఘా విమానాన్ని 314



కి.మీ. దూరంలో ఎస్-400 కూల్చివేసినట్లు ఆయన పేర్కొన్నారు. ఇంత దూరంలో భూమి నుంచి ప్రయోగించిన గగనతల రక్షణ క్షిపణి లక్ష్యాన్ని ఛేదించడం అత్యంత అరుదని నాడు రక్షణ రంగంలో చర్చ కూడా జరిగింది.ఎస్-400 అనేది ఒకే మిసైల్ కాదు. ఇందులో అత్యాధునిక రాడార్లు, కమాండ్ వ్యవస్థలు, వివిధ రకాల క్షిపణులు వంటి అనేక భాగాలుంటాయి. వీటిలోని కొన్ని క్షిపణులకు 400 కి.మీ. వరకు లక్ష్యాలను ఛేదించగల సామర్థ్యం ఉంటుంది. దీంతో శత్రు విమానాలు భారత గగనతలానికి చేరకముందే వాటిని గుర్తించి ఎదుర్కోగలవు. ఈ కారణంగానే భారత్ తన బహుళస్థాయి వైమానిక రక్షణ వ్యవస్థలో ఎస్-400కు అధిక ప్రాధాన్యం ఇస్తోంది. 2018లో కుదిరిన తొలి ఒప్పందం ప్రకారం.. భారత్ మొత్తం 5 ఎస్-400 యూనిట్లను కొనుగోలు చేయాలని నిర్ణయించింది. ఇందులో ఇప్పటివరకు 4 యూనిట్లు భారత్‌కు అందాయి. ఇంకో యూనిట్ నవంబర్ నాటికి అందే అవకాశముంది. తాజాగా మరో 5 యూనిట్ల కోసం భారత్ ఆసక్తి చూపుతోంది.

పీఎన్బీలో కరెన్సీ చెస్ట్‌లో నకలీ నోట్ల కలకలం.. ముగ్గురి అరెస్ట్

న్యూఢిల్లీ: దేశంలోని ప్రముఖ ప్రభుత్వ రంగ బ్యాంకుల్లో ఒకటైన పంజాబ్ నేషనల్ బ్యాంక్(పీఎన్‌బీ) కరెన్సీ చెస్ట్‌లో భారీగా నకిలీ నోట్లు బయటపడ్డాయి. ఉత్తర్‌ప్రదేశ్ సహారన్‌పూర్‌లోని పీఎన్‌బీ కరెన్సీ చెస్ట్‌లో సుమారు రూ.7.40 కోట్ల విలువైన నకిలీ కరెన్సీ నోట్లు ఉన్నట్లు ఆడిట్‌లో తేలినట్టు తెలుస్తోంది. బ్యాంకు భద్రతా వ్యవస్థను దాటి నకిలీ నోట్లు కరెన్సీ చెస్ట్‌లోకి ఎలా వచ్చాయనే విషయం కలకలం రేపుతోంది.కరెన్సీ చెస్ట్‌లో భద్రపరిచిన అసలు నోట్లను మాయం చేసి, వాటి స్థానంలో నకిలీ నోట్లను ఉంచినట్లు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. కరెన్సీ చెస్ట్ నుంచి బ్యాంక్ ప్రధాన కార్యాలయానికి పంపిన సొమ్ములో సుమారు రూ.4.30 లక్షల వ్యత్యాసం కనిపించడంతో ఈ విషయం వెలుగులోకి వచ్చింది. దీంతో పీఎన్‌బీ నోడల్ అధికారి విచారణ ప్రారంభించారు. ఈ మేరకు విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న సీనియర్ డివిజనల్ మేనేజర్ సహా ఇద్దరు కరెన్సీ చెస్ట్ మేనేజర్లను బ్యాంక్ యాజమాన్యం సస్పెండ్ చేసినట్లు సమాచారం. అయితే.. ఆ నకిలీ నోట్లు ఎలా వచ్చాయి? అసలు నోట్ల స్థానంలో వాటిని ఎవరు ఉంచారు? ఈ వ్యవహారంలో మరెవరైనా ప్రమేయం ఉందా? అనే కోణాల్లో దర్యాప్తు సాగిస్తున్నారు అధికారులు.మరోవైపు.. కరెన్సీ చెస్ట్‌లోని నోట్ల కట్టల నుంచి అక్కడి స్వీపర్ నగదు తీస్తున్న దృశ్యాలు సీసీటీవీ కెమెరాల్లో నమోదైనట్లు అధికారులు గుర్తించారు. దీంతో సదరు నోడల్ అధికారి ఫిర్యాదు మేరకు స్థానిక పోలీస్ స్టేషన్‌లో బ్యాంకు అధికారులతో పాటు స్వీపర్‌పై కేసు నమోదైనట్లు సమాచారం. కేసు దర్యాప్తులో భాగంగా కరెన్సీ చెస్ట్‌లోని నగదు లెక్కలు, రికార్డులు, సీసీటీవీ ఫుటేజీ, నగదు తరలింపు వివరాలను పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ వ్యవహారంలో అసలు బాధ్యులు ఎవరనేది దర్యాప్తులో తేలాల్సి ఉంది.



సచివాలయం వద్ద సెక్రటేరియట్ ఉద్యోగుల ఆందోళన..



కాంగ్రెస్ సర్కార్ హయాంలో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యోగుల పరిస్థితి ఎలా ఉందో తెలియజేసే దృశ్యాలు ప్రతీ రోజు కనిపిస్తున్న విషయం తెలిసిందే. ఓ వైపు ఆశాకార్యకర్తలు తమకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ ఇప్పటికే హైదరాబాద్‌తోపాటు రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కూడా చేపట్టారు. కాంగ్రెస్ సర్కార్ నిర్లక్ష్య వైఖరిని ఎండగట్టేందుకు రాష్ట్ర పరిపాలనకు తలమానికంగా నిలిచే సెక్రటేరియట్‌లో పని చేసే ఉద్యోగులు సైతం కదం తొక్కారు.సెక్రటేరియట్ ఉద్యోగులు తెలంగాణ సచివాలయం ప్రధాన ద్వారం ఎదుట నిరసనకు దిగారు. తమకు రావాల్సిన పెండింగ్ బిల్లులు, పీఆర్సీ, డీఏలు, ఈహెచ్ఎస్ సమస్యలు వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఉద్యోగులంతా కలిసి బాహుబలి ద్వారం ఎదుట నిరసనకు దిగారు. రాష్ట్రంలో ఉద్యోగుల పరిస్థితి ఎలా ఉందో ఈ వీడియో మరోసారి చెప్పకనే చెబుతోంది.

ఉరి వేసుకుని మమతా బెనర్జీ మేనకోడలు ఆత్మహత్య



కోల్‌కతా: పశ్చిమ బెంగాల్ మాజీ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ మేనకోడలు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నది. బాధితురాలు పేరు బ్రిస్టీ ముఖర్జీ. ఆమె వయసు 28 ఏళ్లు. బీర్‌భమ్‌లోని రాంపూర్‌హాట్‌లో ఆమె బలవన్మరణానికి పాల్పడింది. టీచర్ ఉద్యోగం కోల్పోవడంతో బ్రిస్టీ మానసిక సమస్యతో బాధపడుతున్నది. 2023 మార్చిలో బోల్‌పుర్ అప్పర్ ప్రైమరీ స్కూల్‌లో నాన్ టీచింగ్ సిబ్బందిలో ఆమె చేరింది. కానీ టీచర్ రిక్రూట్‌మెంట్‌లో అక్రమాలు జరిగినట్లు రుజువు కావడంతో సుమారు 26 వేల మంది టీచింగ్, నాన్ టీచింగ్ స్టాఫ్ ఉద్యోగులను ప్రభుత్వం తొలగించిన విషయం తెలిసిందే. అభ్యర్థుల నుంచి డబ్బు తీసుకుని ఫేవర్ చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. టీచర్ల నియామకాన్ని కోల్‌కతా హైకోర్టుతో పాటు సుప్రీంకోర్టు కొట్టివేసింది. కుసుంబ గ్రామానికి చెందిన బ్రిస్టీ ముఖర్జీ తండ్రి నిహార్ ముఖర్జీ. ఆయన మమతా బెనర్జీకి సోదరుడు అవుతాడు. తృణమూల్ కాంగ్రెస్ పార్టీలో ఆయన నేతగా ఉన్నారు. అయితే టీచర్ల రిక్రూట్‌మెంట్‌పై కోర్టు తీర్పు తర్వాత బ్రిస్టీ తీవ్ర క్షోభకు గురైనట్లు తెలుస్తోంది. ఎంపికైన అభ్యర్థుల జాబితాలో ఆమె 608వ స్థానంలో ఉన్నది.

వరద ప్రవాహంలో చిక్కుకున్న బైకర్.. ప్రాణాలకు తెగించి కాపాడిన మహిళలు..

సిమ్లా: హిమాచల్ ప్రదేశ్‌లోని చంబా జిల్లాలో వరదల్లో చిక్కుకున్న యువకుడిని ఓ కుటుంబం కాపాడిన వీడియో నెట్టింట వైరల్‌గా మారింది. భారీ వర్షాలకు ఒక్కసారిగా పెద్దఎత్తున వరదనీరు పోటెత్తడంతో ఓ బైకర్ చిక్కుకుపోయాడు. అటుగా వెళ్తున్న ఓ కుటుంబం అత్యంత సాహసోపేతంగా ఆ యువకుడిని కాపాడేందుకు ముందుకొచ్చింది. తమ ప్రాణాలకు తెగించి మరీ అతడిని సురక్షితంగా ప్రమాదం నుంచి బయటపడేసింది. ఈ ఘటనకు సంబంధించిన వీడియో ఇప్పుడు నెట్టింట వైరల్ అయ్యింది.భటియత్ జిల్లా భర్మాలా ప్రాంతంలో సోమవారం సాయంత్రం భారీ వర్షం కురిసింది. పెద్దఎత్తున కురిసిన వానకు వరదనీరు పోటెత్తింది. నిమిషాల వ్యవధిలోనే ఆ ప్రాంతమంతా పెద్ద ఏరులా మారిపోయింది. కకియారా-తునుహట్టి రహదారిపైకి కూడా వరదనీరు దూసుకొచ్చింది. ఇదే సమయంలో ఆ రహదారిపై ప్రయాణిస్తున్న మమ్లా గ్రామానికి చెందిన ఓ బైకర్ వరదనీటిలో చిక్కుకుపోయాడు. ప్రవాహం ఉధృతికి ద్విచక్రవాహనంతో సహా అతను కొంతదూరం కొట్టుకుపోయాడు. అనంతరం రోడ్డుపక్కన ఉన్న ఓ చెట్టును పట్టుకుని వరదనీటిలో కొట్టుకుపోకుండా బలంగా నిలబడిపోయాడు. అదే రహదారిపై ప్రయాణిస్తున్న ఓ కుటుంబం బైకర్‌ను కాపాడేందుకు ముందుకొచ్చింది.కారులో ఉన్న ఓ యువకుడు, ఇద్దరు మహిళలు తమ ప్రాణాలు పణంగా పెట్టి మరీ ముందుకొచ్చారు. బైకర్ సమీపానికి తమ వాహనాన్ని తీసుకెళ్లి ఆపారు. అనంతరం కారు డోర్లు తెరిచిన యువకుడు వరదనీటిలో నిలుచోగా.. తమ చున్నీలను తాడుగా కట్టిన మహిళలు ఆ యువకుడి సాయంతో బైకర్ వైపుగా విసిరారు. చివరికి బాధితుడు తాడును పట్టుకోగా.. సురక్షితంగా అతడిని ఒడ్డుకు చేర్చారు. ఆ కుటుంబం సమయస్ఫూర్తి, ధైర్యం ఓ ప్రాణాన్ని నిలబెట్టడంతో ఈ ఘటనకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఆపదలో ఉన్న అపరిచిత వ్యక్తిని కాపాడిన ఆ కుటుంబంపై నెటిజన్లు ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు.



స్పోర్ట్స్ గన్

క్రికెట్‌లో కోహ్లీనే మెస్సి, రొనాల్డో.. థాయ్ ఇన్‌ఫ్లుయెన్సర్





భారత మాజీ కెప్టెన్, స్టార్ క్రికెటర్ విరాట్ కోహ్లీకి ఉన్న క్రేజ్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. అయితే చారిత్రక లార్డ్స్ మైదానంలో కోహ్లీని చూసిన ఓ థాయ్ ఇన్‌ఫ్లుయెన్సర్ రియాక్షన్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. థాయ్ స్పోర్ట్స్ కంటెంట్ క్రియేటర్ నాంజీ.. క్రికెట్‌లో కోహ్లీనే మెస్సి, రొనాల్డో అంటూ పోల్చడం అభిమానులను ఆకట్టుకుంటోంది. ఐసీసీ మహిళల టీ20 ప్రపంచకప్ సందర్భంగా జూన్‌లో నాంజీ లార్డ్స్ మైదానానికి వెళ్లింది. అక్కడ అనూహ్యంగా కోహ్లీతో పాటు భారత మాజీ ఓపెనర్ శిఖర్ ధావన్‌ను చూసింది. ఆ సమయంలో తీసిన వీడియో తాజాగా మరోసారి సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఇన్‌స్టాగ్రామ్‌లో ఈ వీడియోకు దాదాపు మిలియన్‌కు చేరువలో వ్యూస్ రావడం విశేషం.కోహ్లీని చూసిన వెంటనే నాంజీ ఉత్సాహంతో స్పందించింది. 'నా పక్కనే ఎవరున్నారో తెలుసా. క్రికెట్‌లో మెస్సి, రొనాల్డో అయిన విరాట్ కోహ్లీ. ప్రపంచంలో అత్యధికంగా ఫాలో అవుతున్న ప్లేయర్లలో అతడు మూడో స్థానంలో ఉన్నాడు. భారత్‌కు చెందిన ఈ క్రికెటర్‌కు సోషల్ మీడియాలో 273 మిలియన్ల మంది ఫాలోవర్లు ఉన్నారు. క్రికెట్‌కు ప్రపంచవ్యాప్తంగా కోట్లాది మంది అభిమానులు ఉన్నారు. కోహ్లీ అత్యుత్తమ ఆటగాళ్లలో ఒకడు. క్రికెటర్లను కేవలం ఆటగాళ్లుగా కాకుండా ఫిట్‌నెస్, లైఫ్‌స్టైల్ ఐకాన్‌లుగా మార్చడంలో అతడు కీలక పాత్ర పోషించాడు. లార్డ్స్‌లో భారత క్రికెట్ దిగ్గజాన్ని ప్రత్యక్షంగా చూస్తానని ఊహించలేదు. భారత మహిళల ప్రపంచకప్ మ్యాచ్‌లకు మద్దతుగా క్రికెట్‌లోని అతిపెద్ద ఐకాన్‌లలో ఒకరు రావడం అద్భుతంగా అనిపించింది' అంటూ ఆమె తన అనుభూతిని పంచుకుంది.

అఫ్గాన్ సిరీస్‌కు ముందు టీమిండియాకు షాక్.. మళ్లీ గాయపడ్డ హార్దిక్ పాండ్య!



అఫ్గానిస్థాన్‌తో జరగనున్న టీ20 సిరీస్‌కు ముందు టీమిండియాకు షాక్ తగిలింది. గాయం నుంచి కోలుకుని అంతర్జాతీయ క్రికెట్‌లోకి రీఎంట్రీ ఇవ్వాలని భావిస్తోన్న స్టార్ ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్య మళ్లీ గాయపడినట్లు తెలుస్తోంది. తొడ కండరాల గాయంతో కొంతకాలంగా బీసీసీఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో హార్దిక్ కోలుకుంటున్నాడు. ఫిట్‌నెస్ సాధించాడని.. జట్టులోకి రావడానికి సిద్ధంగా ఉన్నాడని ఇటీవలే సీఓఈ వర్గాలు వెల్లడించాయి. ఈ క్రమంలో హార్దిక్ పాండ్య మళ్లీ గాయపడినట్లు తెలుస్తోంది.ఫిట్‌నెస్ సాధించడంతో సెప్టెంబర్ 13 నుంచి అఫ్గాన్‌తో జరిగే మూడు టీ20ల సిరీస్‌కు హార్దిక్ అందుబాటులోకి వస్తాడని అంతా భావించారు. అయితే తాజాగా శిక్షణ సమయంలో అతడి కాలికి గాయమైనట్లు సమాచారం. దీంతో అఫ్గాన్‌తో సిరీస్‌కు పాండ్య రీఎంట్రీ కష్టమేనని వార్తలు వస్తున్నాయి. ఈ సిరీస్ కోసం భారత సెలక్షన్ కమిటీ ఈ వారంలో జట్టును ప్రకటించే అవకాశం ఉంది. అప్పుడే హార్దిక్ పాండ్యపై ఓ స్పష్టత రానుంది.టీ20 ప్రపంచకప్ 2026 ఫైనల్లో న్యూజిలాండ్‌తో జరిగిన మ్యాచ్‌లో హార్దిక్ చివరిసారిగా టీమిండియా తరపున టీ20 ఆడాడు. ఆ తర్వాత గాయం కారణంగా అఫ్గానిస్థాన్‌తో వన్డే సిరీస్‌తో పాటు ఐర్లాండ్, ఇంగ్లండ్‌లతో జరిగిన వైట్‌బాల్ సిరీస్‌లు, జింబాబ్వేతో జరిగిన టీ20 సిరీస్‌లకు దూరమయ్యాడు. మరోవైపు ఆల్‌రౌండర్లు నితీశ్ కుమార్ రెడ్డి, వాషింగ్టన్ సుందర్ గాయాల నుంచి కోలుకునే ప్రక్రియ ఆశాజనకంగా కొనసాగుతున్నట్లు సమాచారం. అఫ్గానిస్థాన్ సిరీస్‌కు వీరిద్దరినీ ఎంపిక చేసే విషయంలో సెలెక్టర్లు నిర్ణయం తీసుకోనున్నారు. టీమిండియా స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రాకు కూడా ఇంకా సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ నుంచి అంతర్జాతీయ క్రికెట్‌లోకి తిరిగి రావడానికి క్లియరెన్స్ రాలేదు. 2027 వన్డే ప్రపంచకప్‌ను దృష్టిలో ఉంచుకుని బుమ్రాను ప్రధానంగా వన్డేలు, టెస్టులకు అందుబాటులో ఉంచాలని బీసీసీఐ భావిస్తోంది.

యూఎస్ ఓపెన్: అల్కరాజ్ అదిరిపోయే రీఎంట్రీ.. తొలి రౌండ్‌లో ఘన విజయం

నాలుగు నెలల విరామం తర్వాత టెన్నిస్ కోర్టులోకి అడుగుపెట్టిన డిఫెండింగ్ ఛాంపియన్ కార్లోస్ అల్కరాజ్ అదరగొట్టాడు. యూఎస్ ఓపెన్ తొలి రౌండ్‌లోనే ఘన విజయంతో టోర్నీలో తన ప్రయాణాన్ని మొదలుపెట్టాడు. మణికట్టు గాయం కారణంగా ఏప్రిల్ నుంచి ఆటకు దూరమైన అల్కరాజ్.. ఆర్థర్ యాష్ స్టేడియంలో రష్యా ఆటగాడు రోమన్ సఫియులిన్‌పై 6-4, 6-4, 6-4 తేడాతో వరుస సెట్లలో విజయం సాధించాడు. ఆది నుంచి ప్రత్యర్థిపై ఆధిపత్యం చూపిస్తూ రెండో రౌండ్‌లోకి దూసుకెళ్లాడు.'గత ఐదు నెలలు నాకు చాలా కఠినంగా గడిచాయి. మళ్లీ ఆర్థర్ యాష్ స్టేడియంలో అడుగుపెట్టి పోటీ పడటం ఎంతో ప్రత్యేకంగా అనిపించింది. తిరిగి రావడానికి ఇంతకంటే మంచి టోర్నీని ఎంచుకోలేనేమో. సాధ్యమైనంతగా ఈ క్షణాలను ఆస్వాదించేందుకు ప్రయత్నించాను. ప్రేక్షకులను, వారి ఉత్సాహాన్ని, పోటీ వాతావరణాన్ని ఎంతో మిస్ అయ్యాను. నిజం చెప్పాలంటే ప్రతిదీ మిస్ అయ్యాను' అని అల్కరాజ్ మ్యాచ్ అనంతరం వెల్లడించాడు.ఈ ఏడాది ఆస్ట్రేలియన్ ఓపెన్‌ను గెలుచుకున్న అల్కరాజ్.. సీజన్‌ను మరో గ్రాండ్‌స్లామ్ టైటిల్‌తో ముగించాలని పట్టుదలగా ఉన్నాడు. మరో స్టార్ ఆటగాడు నొవాక్ జకోవిచ్ ఈ టోర్నీలో అనూహ్యంగా తొలి రౌండ్‌లోనే ఇంటిముఖం పట్టాడు. మరియానో నవోనే చేతిలో ఐదు సెట్ల హోరాహోరీ పోరులో ఓడిపోయాడు. 20 ఏళ్ల తర్వాత జకోవిచ్ గ్రాండ్‌స్లామ్‌లో ఇంత తొందరగా నిష్క్రమించడం ఇదే తొలిసారి. ఇప్పటికే ప్రపంచ నంబర్ వన్ యానిక్ సినర్ మోకాలి గాయం కారణంగా టోర్నీకి దూరమయ్యాడు. ఇప్పుడు జకోవిచ్ కూడా తప్పుకోవడంతో అల్కరాజ్‌కు మరో అడ్డంకి తొలగినట్లైంది.



మెస్సి ఆస్తి ఎంతో తెలిస్తే మతిపోవాల్సిందే!

స్పోర్ట్స్ డెస్క్: అర్జెంటీనా స్టార్, లెజండరీ ప్లేయర్ లియోనెల్ మెస్సి అంతర్జాతీయ ఫుట్‌బాల్‌కు వీడ్కోలు పలికిన సంగతి తెలిసిందే. ఈ విషయాన్ని తన ఇన్‌స్టాగ్రామ్ వేదికగా ఓ భావోద్వేగ లేఖ ద్వారా వెల్లడించాడు. మెస్సి రిటైర్‌మెంట్ ప్రకటించినప్పటికీ ఇంటర్ మయామి క్లబ్ తరఫున ఫుట్‌బాల్ ఆటను కొనసాగిస్తున్నాడు. ఇక మెస్సి రిటైర్‌మెంట్ నేపథ్యంలో అతడి ఆస్తుల గురించి చర్చ జరుగుతోంది. మరి.. మెస్సి ఆస్తులు ఎంత ఉన్నాయి, ఆ వివరాలు ఏమిటో ఇప్పుడు చూద్దాం...21 ఏళ్ల సుదీర్ఘ అంతర్జాతీయ కెరీర్‌లో లియోనెల్ మెస్సి కళ్లు చెదిరే రీతిలో ఆస్తులు సంపాదించాడని తెలుస్తోంది. తన ఆటతో ప్రపంచవ్యాప్తంగా అభిమానులను సొంతం చేసుకున్న మెస్సి.. ఫుట్‌బాల్ టీమ్ కాంట్రాక్ట్స్, వాణిజ్య ప్రకటనలు, వ్యాపారాలు, రియల్ ఎస్టేట్ వంటి వివిధ మార్గాల్లో కోట్ల రూపాయలు ఆర్జించాడు. ప్రస్తుతం అతడు ఏడాదికి 140 మిలియన్ డాలర్లు ఆర్జిస్తున్నట్లు సమాచారంఫోర్బ్స్ అంచనా ప్రకారం లియోనెల్ మెస్సి నెట్ వర్త్ 1.1 బిలియన్ డాలర్లు. దాని విలువ భారత కరెన్సీ ప్రకారం సుమారు రూ.10,590 కోట్లు ఉంటుంది. బార్సిలోనా క్లబ్ నుంచి మొదలైన మెస్సి ఆర్థిక ప్రస్థానం పారిస్ సెయింట్ జర్మైన్, ఇంటర్ మియామీ అగ్రిమెంట్స్ ద్వారా భారీగా చేరింది. అలానే సోషల్ మీడియాలో కోట్లాది మంది అభిమానులు ఉండటంతో.. మెస్సి ఇన్‌స్టాగ్రామ్ కంటెంట్ ద్వారా ఒక్కో పోస్ట్‌కు సుమారు 2.7 మిలియన్ డాలర్లు సంపాదిస్తున్నట్లు తెలుస్తోంది.



ఫిలిప్స్ సూపర్‌మ్యాన్ క్యాచ్.. తానే నమ్మలేకపోయాడు!



క్రికెట్‌లో అద్భుతమైన ఫీల్డింగ్‌కు మారుపేరుగా నిలిచిన న్యూజిలాండ్ స్టార్ ఆల్‌రౌండర్ గ్లెన్ ఫిలిప్స్ మరోసారి సత్తా చాటాడు. కరీబియన్ ప్రీమియర్ లీగ్(సీపీఎల్)2026లో బౌండరీ లైన్ వద్ద అతడు పట్టిన సింగిల్ హ్యాండెడ్ క్రేజీ క్యాచ్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఆ క్యాచ్ పట్టి ఫిలిప్స్ కూడా కాసేపు ఆశ్చర్యపోయాడు.గయానా అమెజాన్ వారియర్స్, ట్రిన్‌బాగో నైట్ రైడర్స్ మధ్య జరిగిన మ్యాచ్‌లో ఈ అద్భుతం చోటుచేసుకుంది. తొలుత బ్యాటింగ్ చేసిన గయానా 186 పరుగులు చేసింది. 187 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన ట్రిన్‌బాగో ఇన్నింగ్స్‌లో రెండో ఓవర్ ముగిసేసరికి స్కోరు 17/0. ఈ సమయంలో డ్వైన్ ప్రిటోరియస్ వేసిన బంతిని సునీల్ నరైన్ భారీ షాట్ ఆడాడు. బంతి డీప్ మిడ్ వికెట్ దిశగా దూసుకెళ్లింది. అక్కడ ఫీల్డింగ్ చేస్తున్న ఫిలిప్స్.. బౌండరీ లైన్ వైపు పరుగెత్తుకుంటూ వెళ్లి, గాల్లోకి ఎగిరి కేవలం ఒంటి చేత్తో బంతిని అందుకున్నాడు. అది అంత సులభమైన క్యాచ్ కాదు. బౌండరీ లైన్‌ను తాకకుండా అద్భుతమైన టైమింగ్‌తో బంతిని ఒంటి చేత్తో అందుకున్న ఫిలిప్స్.. వెంటనే తన చేతిని, క్యాచ్‌ను చూసుకుని తానే నమ్మలేనట్లుగా స్పందించాడు.ఫిలిప్స్‌కు ఇలాంటి అద్భుత క్యాచ్‌లు కొత్తేమీ కాదు. ఒంటి చేత్తో, డైవ్ చేస్తూ, గాల్లోకి ఎగిరి అసాధ్యంగా కనిపించే క్యాచ్‌లను కూడా అతడు సునాయాసంగా అందుకుంటుంటాడు. అందుకే అభిమానులు, కామెంటేటర్లు అతడిని ముద్దుగా 'సూపర్‌మ్యాన్' అని పిలుస్తుంటారు. అఖఒలో ఫిలిప్స్ పట్టిన ఈ క్యాచ్‌కు సంబంధించిన వీడియో వైరల్‌గా మారడంతో క్రికెట్ అభిమానులు అతడి ఫీల్డింగ్ నైపుణ్యాన్ని ప్రశంసిస్తున్నారు. అంతర్జాతీయ క్రికెట్‌లో ఇప్పటివరకు 112 క్యాచ్‌లు అందుకున్న ఫిలిప్స్.. రనౌట్లు, స్టంపింగ్‌లలోనూ తన ముద్ర వేశాడు.

అర్జెంటీనా జెర్సీ కళ తప్పుతుంది.. మెస్సి రిటైర్‌మెంట్‌పై భావోద్వేగ సందేశాలు

ఫుట్‌బాల్ దిగ్గజం లియోనెల్ మెస్సి అంతర్జాతీ కెరీర్‌కు వీడ్కోలు పలికిన సంగతి తెలిసిందే. ప్రపంచవ్యాప్తంగా ఉన్న అభిమానులు, మాజీ ప్లేయర్లు అతడి అద్భుతమైన కెరీర్‌కు గుర్తు చేసుకుంటూ ప్రశంసలు కురిపిస్తున్నారు. పలువురు ప్రముఖులు సోషల్ మీడియా వేదికగా సందేశాలు పంపుతున్నారు.'నంబర్ 10 లేకుండా అర్జెంటీ జెర్సీ ఇకపై ప్రత్యేకంగా అనిపించదు. ఒత్తిడి, పట్టుదల, ఎన్నో పరాజయాలు, చివరకు అద్భుతమైన విజయాలతో మీ ఫుట్‌బాల్ కెరీర్ నిండిపోయింది. మెస్సి.. నువ్వు వదిలిన వారసత్వం అద్భుతం' – శిఖర్ ధావన్

'చరిత్ర తిరగరాస్తూనే దిగ్గజాలుగా నిలిచేవారు చాలా కొద్ది మంది మాత్రమే ఉంటారు. వారిలో నువ్వొకడివి లియో. ఆహా.. ఎంత అద్భుతమైన కెరీర్! చివరి విజిల్ తర్వాత కూడా ప్రపంచం ఈ ఆటగాడిని గుర్తుంచుకుంటుంది' – యువరాజ్ సింగ్

అర్జెంటీనా తరఫున ఎన్నో రికార్డులు

మెస్సి అర్జెంటీనా తరఫున అత్యధిక మ్యాచ్‌లు ఆడిన ఆటగాడిగానే కాకుండా.. అత్యధిక గోల్స్ చేసిన ఆటగాడిగానూ కొనసాగుతున్నాడు. జాతీయ జట్టు తరఫున 203 మ్యాచ్‌లు ఆడి 124 గోల్స్ సాధించాడు. 2006 నుంచి 2026 వరకు ఏకంగా ఆరు ప్రపంచకప్‌లలో మెస్సి పాల్గొన్నాడు. మొత్తం 34 మ్యాచ్‌ల్లో 21 గోల్స్ సాధించాడు. ప్రపంచకప్ చరిత్రలో అత్యధిక గోల్స్ చేసిన ఆటగాళ్ల జాబితాలో రెండో స్థానంలో ఉన్నాడు. ఫ్రాన్స్ స్టార్ కిలియన్ ఎంబాపే 22 గోల్స్‌తో అగ్రస్థానంలో ఉన్నాడు. అంతర్జాతీయ ఫుట్‌బాల్‌కు మెస్సి వీడ్కోలు పలికినా.. క్లబ్ ఫుట్‌బాల్‌లో మాత్రం కొనసాగనున్నాడు. అమెరికా మేజర్ లీగ్ సాకర్‌లో ఇంటర్ మియామి తరఫున అతడు తన ఆటను కొనసాగించనున్నాడు.



సినిమా

దృశ్యం–4 కూడా తెరకెక్కడం ఖాయం




స్పష్టత ఇచ్చిన నిర్మాత ఆంటోనీ భారతీయ చలనచిత్ర పరిశ్రమలో సస్పెన్స్ థ్రిల్లర్ జోనర్‌కు సరికొత్త నిర్వచనం ఇచ్చిన 'దృశ్యం' ఫ్రాంచైజీ నుంచి అదిరిపోయే అప్‌డేట్ వచ్చింది. ఈ సిరీస్‌లో ఇప్పటివరకు వచ్చిన చిత్రాలు బాక్సాఫీస్ వద్ద సంచలనాలు సృష్టించగా, తాజాగా ఈ ఫ్రాంచైజీలో నాలుగో భాగంగా 'దృశ్యం 4' తెరకెక్కనున్నట్లు చిత్ర ప్రముఖ నిర్మాత ఆంటోనీ పెరుంబావూర్ అధికారికంగా ప్రకటించారు. మలయాళ దిగ్గజ నటుడు మోహన్‌లాల్ మరోసారి తన అత్యంత శక్తివంతమైన, ప్రేక్షకులను ఎంతగానో కట్టిపడేసిన 'జార్జ్‌కుట్టి' పాత్రలో కనిపించనున్నారు. ఇటీవల విడుదలైన 'దృశ్యం 3' బాక్సాఫీస్ వద్ద కాసుల వర్షం కురిపించడంతో పాటు, ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకులను సరికొత్త ఉత్కంఠలోకి నెట్టింది. ఈ నేపథ్యంలో కేరళలో జరిగిన ఓ ప్రతిష్టాత్మక అవార్డు వేడుకలో పాల్గొన్న నిర్మాత ఆంటోనీ పెరుంబావూర్ మాట్లాడుతూ.. 'దృశ్యం 4' చిత్రాన్ని కచ్చితంగా నిర్మిస్తున్నామని స్పష్టం చేశారు. ఈ సిరీస్‌ను అద్భుతమైన మలుపులతో నడిపించిన మాస్టర్ మైండ్ డైరెక్టర్ జీతూ జోసెఫ్ ఈ చిత్రానికి కూడా దర్శకత్వం వహించనుండటంతో అంచనాలు అంబరాన్ని అంటుతున్నాయి. మొదటి భాగం నుంచి ప్రతి సీక్వెల్‌లోనూ తన కుటుంబాన్ని కాపాడుకోవడం కోసం జార్జ్‌కుట్టి పోలీసులను, చట్టాన్ని ఏ విధంగా బురిడీ కొట్టించాడనే కథాంశాలు ప్రేక్షకులకు సరికొత్త అనుభూతిని పంచాయి. ఇప్పుడు నాలుగో భాగం ప్రకటన రావడంతో.. జార్జ్‌కుట్టి ఈసారి ఏ స్థాయి సవాళ్లను ఎదుర్కోబోతున్నాడు, ఎలాంటి మైండ్-బ్లోయింగ్ ట్విస్టులతో కథను నడిపించనున్నాడనే ఆసక్తి సర్వత్రా నెలకొంది. త్వరలోనే ఈ క్రేజీ ప్రాజెక్ట్‌కి సంబంధించిన పూర్తి వివరాలు, నటీనటులు మరియు షూటింగ్ షెడ్యూల్ అధికారికంగా వెల్లడి కానున్నాయి.

త్రిష, తమన్నా కల నెరవేరింది.. కయాదు వంతు ఎప్పుడు?



కయాదు లోహర్‌కు ఫ్లైట్ జర్నీ ఊహించని ఫ్యాన్ మూమెంట్‌గా మారింది. తన పక్క సీటులో రజినీకాంత్ కనిపించడంతో వెంటనే సెల్ఫీ తీసుకుని సోషల్ మీడియాలో షేర్ చేసింది. రజినీని చూడగానే దళపతిలోని సుందరి పాట గుర్తొచ్చిందని చెప్పిన కయాదు.. ఏదో ఒక రోజు ఆయనతో స్క్రీన్ షేర్ చేయాలనే కోరికను కూడా బయటపెట్టింది. రజినీతో నటించాలని కోరుకున్న నటీనటుల లిస్ట్ ప్రతీ ఇండస్ట్రీలో ఉంటుంది. త్రిషకు కూడా ఇది చాలా కాలం వెంటాడిన డ్రీమ్. 2018లో పేటలో అవకాశం వచ్చినప్పుడు తన కెరీర్ ఒక సర్కిల్ పూర్తి చేసుకున్నట్లు అనిపిస్తోందని చెప్పింది. రజినీకి ముందు ఫ్యాన్‌ని, ఆ తర్వాతే కోస్టార్‌ని అంటూ అప్పట్లో తన ఆనందాన్ని పంచుకుంది. చాలా ఏళ్లుగా ఎదురుచూసిన కాంబినేషన్ చివరకు ఆ సినిమాతో కుదిరిందితమన్నాకు కూడా జైలర్‌తో అలాంటి అవకాశం వచ్చింది. రజినీతో పని చేయడం తన కల నెరవేరిన మూమెంట్ అని ఆమె చెప్పింది. కాజల్ అగర్వాల్ అయితే 2017లోనే తన విష్‌లిస్ట్‌లో రజినీకాంత్ పేరు ఉందని ఓ ఇంటర్వ్యూలో చెప్పింది. కానీ ఇప్పటివరకు ఆ కాంబినేషన్ మాత్రం సెట్ కాలేదు. అంటే కోరిక చెప్పగానే సినిమా వచ్చేస్తుందనే లెక్క లేదు. రజినీ సినిమాల్లో సరైన పాత్ర, దర్శకుడి ప్లాన్ రెండూ కలవాలి. కయాదు విషయంలో మాత్రం ప్రస్తుతం కెరీర్ స్పీడ్ బాగుంది. డ్రాగన్ తర్వాత తమిళంలో మంచి గుర్తింపు వచ్చింది. ఈ ఏడాది ఫంకీ, పల్లిచట్టంబి, ఇదయం మురళి సినిమాల్లో కనిపించింది. ఇప్పుడు నాని ది ప్యారడైజ్‌తో పాటు ఇమ్మోర్టల్, సూర్య 48, ఐయామ్ గేమ్, మంజనాథి లాంటి సినిమాలు లైనప్‌లో ఉన్నాయి. తెలుగు, తమిళం, మలయాళంలో ఒకేసారి అవకాశాలు రావడం ఆమెకు పెద్ద ప్లస్.మరోవైపు రజినీ ఇప్పటికీ కొత్త తరం హీరోయిన్లు, నటులతో వరుసగా సినిమాలు చేస్తున్నారు. ప్రస్తుతం జైలర్ 2 అక్టోబర్ 15 రిలీజ్‌కు సిద్ధమవుతుండగా, ధర్మన్ షూటింగ్ కూడా జరుగుతోంది. అంటే రాబోయే సినిమాల్లో కొత్త కాంబినేషన్లకు అవకాశం లేకపోలేదు. కానీ కయాదు కోసం ఏదైనా ప్రాజెక్ట్ ఉందని మాత్రం ఇప్పటివరకు సమాచారం లేదు. ఇప్పటికి కయాదుకు దొరికింది రజినీ పక్క సీటు మాత్రమే. కానీ త్రిష, తమన్నా లాంటి హీరోయిన్లకు ఒకప్పుడు ఫ్యాన్‌గా ఉన్న కోరిక తర్వాత నిజంగానే స్క్రీన్ మీద నెరవేరింది. కయాదు కూడా ప్రస్తుతం పెద్ద సినిమాల వైపు వెళ్తున్న సమయంలో తన కోరికను బయటపెట్టింది. మరి ఈ ఫ్లైట్ సెల్ఫీ ఎప్పుడైనా ఒక సినిమా ఫోటోగా మారుతుందేమో చూడాలి.

సమంత డెడికేషన్ కి ఫిదా.. ప్రెగ్నెన్సీలో కూడా?



: టాలీవుడ్ స్టార్ హీరోయిన్ సమంత ప్రెగ్నెన్సీ సమయంలోనూ పవర్ ఫుల్ వర్కౌట్స్ చేస్తూ అందరినీ ఆశ్చర్యపరిచింది. సాధారణంగా గర్భిణీలు విశ్రాంతి తీసుకునే సమయంలో సమంత ఏకంగా జిమ్‌లో బరువులు ఎత్తుతూ స్ట్రెంగ్త్ ట్రైనింగ్ చేస్తుండటం విశేషం. ఈ ఏడాది చివర్లో తల్లి కాబోతున్న సమంత, తన ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేసిన ఈ హెవీ ఫిట్‌నెస్ వీడియోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అవుతున్నాయి. అభిమానులతో పాటు నెటిజన్లు ఆమె డెడికేషన్‌ను చూసి అవాక్కవుతున్నారు. డాక్టర్ అనుమతితోనే వర్కౌట్స్.. సమంత హెచ్చరిక: తన వర్కౌట్ వీడియోలతో పాటు సమంత ఒక ముఖ్యమైన సందేశాన్ని పంచుకుంది. డాక్టర్ అనుమతి పొందిన తర్వాతే తాను ఈ వ్యాయామాలు చేస్తున్నట్లు తెలిపింది. అలాగే ప్రీనేటల్ ట్రైనింగ్‌లో శిక్షణ పొందిన నిపుణుడి పర్యవేక్షణలోనే తన శరీర పరిస్థితికి తగ్గట్టుగా వర్కౌట్స్ మలుచుకున్నానని చెప్పింది. ఇక ప్రతి మహిళ ప్రెగ్నెన్సీ ప్రయాణం వేరుగా ఉంటుందని, తనను చూసి ఎవరూ సొంతంగా వ్యాయామాలు చేయవద్దని, తప్పనిసరిగా డాక్టర్ సలహా తీసుకోవాలని సూచించింది. ట్రెండీ స్పోర్ట్స్ అవుట్‌ఫిట్‌లో ఫిట్‌నెస్ మేనియా: ఈ వర్కౌట్ వీడియోలలో సమంత లుక్ కూడా నెటిజన్లను ఎంతగానో ఆకట్టుకుంటోంది. ఆరెంజ్ రంగు స్లిమ్-ఫిట్ ట్యాంక్ టాప్, బర్గండీ రంగు హై-వేస్టెడ్ కంప్రెషన్ లెగ్గింగ్స్ ధరించి ఆమె కనిపించింది. ఇక దానికి తోడు వైట్ స్నీకర్స్ వేసుకుని జిమ్‌లో ఎంతో యాక్టివ్‌గా హెవీ బరువులు ఎత్తుతూ కనిపించింది. ప్రెగ్నెన్సీ గ్లోతో పాటు ఆమెలోని ఫిట్‌నెస్ పట్టుదల ఈ లుక్‌లో స్పష్టంగా కనిపిస్తోంది. ఎశ్రీబనీ ఖీవజీట - టాక్సిక్ స్ట్రీన్స్.. ఇరుముడి వైపు తిరుగుతాయా? 'మా ఇంటి బంగారం' హిట్టుతో డబుల్ హ్యాపీనెస్: రాజ్ నిడిమోరును వివాహం చేసుకున్న తర్వాత, కొద్ది నెలల క్రితం వచ్చిన 'మా ఇంటి బంగారం' సినిమాతో సమంత బాక్సాఫీస్ వద్ద మంచి విజయాన్ని అందుకుంది. ఒకవైపు కెరీర్‌లో బిజీగా ఉంటూనే, మరోవైపు వ్యక్తిగత జీవితంలో మాతృత్వానికి సిద్ధమవుతోంది. ప్రెగ్నెన్సీ సమయంలో కూడా ఫిట్‌నెస్‌ను నిర్లక్ష్యం చేయకుండా క్రమం తప్పకుండా వ్యాయామాలు చేస్తుండటంతో సమంత క్రమశిక్షణను అందరూ అభినందిస్తున్నారు.మెటర్నిటీ లీవ్‌లో సమంత: గతంలో మయోసైటిస్ వ్యాధి బారిన పడినప్పుడు సినిమాలకు లాంగ్ బ్రేక్ ఇచ్చిన సమంత, ఇప్పుడు తన ప్రెగ్నెన్సీ కారణంగా మరోసారి సినిమాలకు కొద్దిరోజుల పాటు తాత్కాలిక విరామం ప్రకటించింది. "మా ఇంటి బంగారం సినిమా విజయం తర్వాత నా ప్రస్తుత పరిస్థితి రీత్యా చిన్న బ్రేక్ తీసుకోక తప్పదు, అందుకే మెటర్నిటీ లీవ్ తీసుకుంటున్నాను.. ఈ సమయం పూర్తయ్యాక మళ్లీ సరికొత్త ప్రాజెక్ట్‌లతో మీ ముందుకు వస్తాను" అని సమంత స్వయంగా చూపిన సంగతి తెలిసిందే. ఇక సమాజంలో గర్భిణీలపై ఉన్న పాత ఆలోచనలను తిరగరాస్తూ, ఆరోగ్యకరమైన జీవనశైలితో ప్రేరణగా నిలుస్తోంది సమంత. నివుణుల సమక్షంలో జాగ్రత్తలు తీసుకుంటూ ఫిట్‌గా ఉండవచ్చని నిరూపిస్తున్న సమంత వర్కౌట్ వీడియోలు ఇప్పుడు సోషల్ మీడియాలో ట్రెండింగ్ టాపిక్‌గా మారాయి..





వంగా - విజయ్.. మళ్ళీ కొత్త ట్రెండా?

: తెలుగు సినిమాల్లో రీ రిలీజ్‌లు ఇప్పుడు కొత్త విషయం కాదు. పోకిరి, జల్సా, ఖుషి నుంచి ఎన్నో పాత సినిమాలు మళ్లీ థియేటర్లలోకి వచ్చాయి. ఒక దశలో అభిమానులు వీటికి భారీగా వెళ్లినా, ఈ ఏడాది కొన్ని రీ రిలీజ్‌లకు ఆ స్థాయి రెస్పాన్స్ కనిపించలేదు. అదే సినిమా, అదే సీన్లు మళ్లీ చూడాలనే ఉత్సాహం ప్రతిసారీ ఉండటం లేదు. ఇలాంటి టైమ్‌లో సందీప్ రెడ్డి వంగా అర్జున్ రెడ్డితో మరో ట్రెండ్ లో ట్రై చేయాలని చూస్తున్నాడు. 2017లో వచ్చిన అర్జున్ రెడ్డి 2027తో పదేళ్లు పూర్తి చేసుకోనుంది. ఆ సందర్భంగా సినిమాను మళ్లీ రిలీజ్ చేయాలని వంగా, విజయ్ దేవరకొండ ప్లాన్ చేస్తున్నారట. రీసెంట్ గా రోమంచకం ట్రైలర్ లో వంగా ఈ విషయాన్ని హైలెట్ చేశాడు. కానీ పాత కాపీని అలాగే తీసుకురావడం లేదట. అప్పట్లో ఎడిటింగ్ లో లేపేసిన సీన్స్ ను మళ్ళీ కలిపి ఎక్స్‌టెండెడ్ వెర్షన్ సిద్ధం చేయాలనేది ఆలోచిస్తున్నారు. విజయ్ రెండు మూడు రోజులు డబ్బింగ్ చెబితే సరిపోతుందని, తనకు మాత్రం దాదాపు 15 నుంచి 20 రోజుల పని ఉంటుందని వంగా చెప్పాడు. ప్రస్తుతం ఆ టైమ్ దొరకకపోవడంతో ప్లాన్ ఇంకా ముందుకు వెళ్లలేదు. ఒకవేళం ఇదే జరిగితే ఈ ప్రయత్నం రెగ్యులర్ రీ రిలీజ్‌లకు కాస్త కొత్తగా ఉంటుంది. ఇప్పటికే చూసిన సినిమాను మంచి క్వాలిటీతో మళ్లీ చూపించడం ఒకటి. పదేళ్ల తర్వాత కొత్త సీన్లు, మార్చిన కట్‌తో అదే కథకు మరో వెర్షన్ ఇవ్వడం మరోటి. అర్జున్ రెడ్డికి ఇప్పటికీ ప్రత్యేకమైన గుర్తింపు ఉండటంతో ఈ ప్రయోగానికి సరిపోయే సినిమా కూడా ఇదే. పైగా రీ రిలీజ్ మార్కెట్‌లో ఇప్పుడు కొంత అలసట కూడా కనిపిస్తోంది. ప్రతి పాత సినిమాను థియేటర్లలోకి తీసుకొస్తుండటంతో మొదట్లో ఉన్న కొత్తదనం తగ్గిందనే మాట ఇండస్ట్రీలో ఉంది. కొన్ని సినిమాలకు రీమాస్టరింగ్, పబ్లిసిటీ ఖర్చులు కూడా తిరిగి రావడం లేదని గతంలో రిపోర్ట్స్ వచ్చాయి. అలాంటప్పుడు కొత్త కంటెంట్ జోడిస్తే ప్రేక్షకుడికి మళ్లీ థియేటర్‌కు రావడానికి ఒక కారణం ఉంటుంది. ఇది వర్కవుట్ అయితే అర్జున్ రెడ్డి వరకే ఆగకపోవచ్చు. దర్శకుల దగ్గర రిలీజ్ కాకుండా మిగిలిపోయిన సీన్లు ఉన్న కల్ట్ సినిమాలకు ఎక్స్‌టెండెడ్ కట్ అనే మరో ఫార్ములా అందరికీ రావచ్చు. బర్త్‌డేకు పాత సినిమాను మళ్లీ వేయడం కాకుండా, కొత్త వెర్షన్ సిద్ధం చేసి రిలీజ్ చేసే ఆలోచన పెరగొచ్చు. అర్జున్ రెడ్డి పదో వార్షికోత్సవానికి ఈ ప్లాన్ నిజంగా పూర్తవుతుందా అనేది ఇంకా ఫిక్స్ కాలేదు. కానీ వంగా 20 రోజులు కూర్చుని సినిమాను మళ్లీ రీవర్క్ చేయాలని ఆలోచనలో ఉన్నాడు. కాబట్టి అతనికి ఆ గ్యాప్ ఎప్పుడూ దొరుకుతుంది అనేది చూడాలి.

Edited, Printed, Published and Owned by NASREEN KHAN , Printed at M/s DATTASAI GRAPHICS :1-1-651/8, Gandhi Nagar, Hyderabad-500 080
Published from H.No.1-7-137, Flat 402, Vijaysai Apartments, Zamistanpur, Musheerabad, Hyderabad- 20, (Telangana) Editor:Nasreen Khan, Ph : 040-27602786, Cell : 965243981 .R.N.I.No.TELTEL/2013/51844